# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | అదివారం 11-02-2024 | సంపుటి: 16 సంచిక: 326 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

ముహూర్తం: శ్రీ శుభకృతు నామ సంవత్సరం, శ్రావణమాసం - శుక్లపక్షం, తిథి : తదియ తె.4:17+వరకు, వర్జ్యం: రా.10:55 నుండి రా.12:38 వరకు, దుర్ముహూర్తం: సా.5:03 నుండి సా.5:54 వరకు, రాహుకాలం: సా.5:10 నుండి సా.6:46 వరకు, అమృత ఘడియలు: ఉ.11:43 నుండి మ.1.28 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఇండియా కూటమికి కేజ్రీవాల్ షాక్

**పంజాబ్‌లో తమది ఒంటరి పోరాటమని స్పష్టీకరణ**

**అన్ని సీట్లకు పోటీ చేస్తామని వెల్లడి**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి10: 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా.. ఏర్పడ్డ విపక్ష కూటమి 'ఇండియా' క్రమంగా బలహీన పడుతోంది. ఈ కూటమిని ఏర్పాటు

మిగతా 2లో..

## అవినీతిపరుల 'అమృతకాలం' నడుస్తోంది

**రాహుల్‌గాంధీ విమర్శలు**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి10: దేశంలో అవినీతిపరుల 'అమృతకాలం' నడుస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఢిల్లీలోని 'ప్రగతి మైదాన్ టన్నెల్' లోపాలపై ఓ కథనాన్ని ఉటంకిస్తూ.. 'ఎక్స్' వేదికగా కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

మిగతా 2లో..






# రూ.2,75,891 కోట్ల.. ఓటాన్ అకౌంట్ బడ్జెట్

## రూ.2,01,178కోట్ల రెవెన్యూ వ్యయం

## రూ.29,669 కోట్ల మూలధన వ్యయం

## ఆరు గ్యారంటీలకు రూ.53,196 కోట్లు

- వ్యవసాయానికి రూ.19.746 కోట్లు
- ఐటీ శాఖకు రూ.774 కోట్లు
- పురపాలక శాఖకు రూ.11,692 కోట్లు
- విద్యా రంగానికి రూ.21,389 కోట్లు
- మూసీ ప్రాజెక్టుకు రూ.1,000 కోట్లు
- వైద్య రంగానికి రూ.11,500 కోట్లు
- ఎస్సీ సంక్షేమ శాఖకు రూ.21,874 కోట్లు
- గృహ నిర్మాణ రంగానికి రూ.7,740 కోట్లు,
- మైనారిటీ సంక్షేమ శాఖకు రూ.2,262 కోట్లు
- బీసీ గురుకుల భవనాల నిర్మాణం కోసం రూ.1546 కోట్లు
- విద్యారంగానికి రూ.21389 కోట్లు
- తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు రూ.500 కోట్లు
- యూనివర్సిటీల్లో సదుపాయాలకు రూ.500 కోట్లు
- వైద్య రంగానికి రూ.11500 కోట్లు,విద్యుత్
- గృహ జ్యోతికి రూ.2418కోట్లు
- విద్యుత్ సంస్థలకు రూ.16825 కోట్లు
- త్వరలో 15వేల మంది కానిస్టేబుళ్ళ నియామకాలు
- ఆరు గ్యారంటీల అమలుకు 53,196 కోట్లు కేటాయింపు
- త్వరలోనే రైతులకు 2 లక్షల రూపాయలు రుణమాఫీ



హైదరాబాద్,ఫిబ్రవరి10: తెలంగాణలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,75,891 కోట్ల అంచనాలతో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌ను అసెంబ్లీలో ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. రూ.2,01,178 కోట్ల రెవెన్యూ వ్యయం, రూ.29,669 కోట్ల మూలధన వ్యయంతో కొత్త ప్రభుత్వ తొలి పద్దును ప్రతిపాదించారు. మార్పు కోరుతూ తెలంగాణ ప్రజలు స్వేచ్ఛను సాధించుకున్నారని.. వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో భట్టి తెలిపారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ

మిగతా స్టేట్ రౌండప్ లో

## ఐదేళ్లలో దేశంలో అనేక రంగాల్లో అభివృద్ధి

### ఆర్టికల్ 370 తొలగింపుతో పూర్తి రాజ్యాంగం ఆవిష్కృతం

- రిఫామ్, పర్‌ఫామ్, ట్రాన్స్‌ఫామ్ లక్ష్యంగా ఐదేళ్ల పాలన
- పార్లమెంట్‌లో చివరిరోజు ప్రధాని మోడీ ప్రసంగం
- రామమందిర నిర్మాణం ప్రతిఒక్కరి ఆకాంక్ష
- సుప్రీం తీర్పు..అయోధ్య నిర్మాణంలో కలసాకారం
- జనవరి 22వేల సంవత్సారాలపాటు చరిత్రలో నిలుస్తుంది
- రాముడు లేని దేశాన్ని ఊహించుకోలేము
- పార్లమెంట్‌లో అయోధ్యపై చర్చలో అమిత్ షా




న్యూఢిల్లీ,ఫిబ్రవరి10: ఈ ఐదేళ్ల కాలంలో దేశంలో ఎన్నో రంగాల్లో అభివృద్ధి సాధించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంట్ సమావేశాల చివరిరోజు సందర్భంగా లోక్‌సభలో ప్రధాని ప్రసంగించారు. ఈ సమావేశాల్లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఆర్టికల్ 370ను తొలగించడం ద్వారా రాజ్యాంగం పూర్తిగా ఆవిష్కృతమైందని ప్రధాని మోదీ అన్నారు. తద్వారా జమ్మూ కశ్మీర్ ప్రజలకు సామాజిక న్యాయం అందించగలుగుతున్నామని అన్నారు.

మిగతా 2లో..

## లోక్‌సభ ఎన్నికలకు ముందే సీఏఏ అమలు

- ఇది ఎవరి హక్కులను హరించేదికాదు
- కేవలం బాధితులకు అండగా నిలచేచట్టం మాత్రమే
- ముస్లింలను కొందరు రెచ్చగొడుతున్నారు
- ఈసారి 370సీట్లతో పక్కాగా గెలుస్తున్నాం

### గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2024లో అమిత్ షా వెల్లడి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి10: దేశంలో సీఏఏ అమలు చేయడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికలలోపు పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)ని నోటిఫై చేసి అమలు చేస్తామని అమిత్ షా తెలిపారు. ఈ చట్టాన్ని డిసెంబర్ 2019లో పార్లమెంట్ ఆమోదించిందని.. ఇది ఎవరి పౌరసత్వాన్ని హరించదన్నారు. బంగ్లాదేశ్, పాకిస్తాన్ సహా ఇతర దేశాల నుంచి

మిగతా 2లో..

## నిరుద్యోగులకు భరోసా కల్పించిన బడ్జెట్

- టీఎస్‌పీఎస్సీకి బ్జడెట్‌లో రూ.40 కోట్లు
- నియోజకవర్గానికి రూ.3వేల 500 ఇందిరమ్మ ఇండ్లు
- బడ్జెట్‌లో రూ.7,740కోట్లు కేటాయింపు
- అందమైన హారంలా మూసీ
- అభివృద్ధికి వేయికోట్లు ప్రతిపాదనలు
- రైతులకు 24గంటల నాణ్యమైన విద్యుత్
- ఉచిత విద్యుత్ పథకానికి రూ.2,418కోట్లు
- ధరణి కొందరికి భరణం.. మరికొందరికి ఆభరణం
- ధరణి పోర్టల్ సమస్యల అధ్యయనానికి కమిటీ
- బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి భట్టి విమర్శలు
- బడ్జెట్‌ను ఆమోదించిన కేబినేట్
- అసెంబ్లీ సోమవారానికి వాయిదా



హైదరాబాద్,ఫిబ్రవరి10: బడ్జెట్‌లో నిరుద్యోగులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభవార్త చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలను నిర్వహించే టీఎస్‌పీఎస్సీకి బ్జడెట్‌లో రూ.40 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. యువకులను రెచ్చగొట్టడం కాదు. అక్కున చేర్చుకుంటాం. వారికి ఆసరాగా ఉంటాం ఆదుకుంటాం. జాబ్ క్యాలెడర్ ప్రకారం ఉద్యోగాలను భర్తీ చేస్తాం. త్వరలోనే మెగా డీఎస్సీ ఉంటుంది. త్వరలో 15 వేల కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ చేసి, నియామక పత్రాలు ఇస్తాం. గ్రూప్ -1లో 64 ఉద్యోగాలని చేర్చి భర్తీ చేయబోతున్నాం. గత పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ గ్రూప్ -1

మిగతా స్టేట్ రౌండప్ లో

## మేడిగడ్డ అక్రమాలపై న్యాయవిచారణ

**సచివాలయం, అమరవీరుల స్థూపం అక్రమాలపైనా విచారణ**

- విచారణ తరవాత చర్యలు తప్పవు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి
- ప్రభుత్వ హామిని అమలు చేసిన ఘనత ఆర్టీసీదే
- తెలంగాణ ఉద్యమంలో కార్మికులదే రీలక పాత్ర

### కొత్తగా వంద బస్సులను ప్రారంభించిన సిఎం రేవంత్



హైదరాబాద్,ఫిబ్రవరి10: మేడిగడ్డ అక్రమాలపై న్యాయవిచారణ జరిపిస్తమని,విచారణ తర్వాతే చర్యలుంటాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన తర్వాత ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. గత ప్రభుత్వం మాదిరి తాము అబద్దాల బడ్జెట్ ప్రవేశపెట్టలేదని, వాస్తవిక బడ్జెట్ ప్రవేశపెట్టామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రభుత్వనికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు తెచ్చుకుంటామని స్పష్టం చేశారు. వ్యవసాయం చేయని భూములకు కూడా రైతుబంధు వెళ్తుందన్నారు. బీఏసీకి హారీష్ రావును అనుమతించని అంశంపై రేవంత్ రెడ్డి స్పందించారు. బిఏసీ కి

మిగతా స్టేట్ రౌండప్ లో

## మొదలైన బండియాత్ర

**కొండగట్టులో పూజలు**

కరీంనగర్,ఫిబ్రవరి10: రానున్న లోక్ సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన శనివారం కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఉదయాన్నే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధిలో అర్చనలు పూర్తయ్యాక మెడిపల్లి నుంచి ప్రజాహిత యాత్ర ప్రారంభించనున్నారు. ఎంపీగా బాధ్యతలు స్వీకరించాక నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసిన పనులను ప్రజలకు వివరిస్తూ ఆయన యాత్ర సాగనుంది. ఈ సందర్భంగా బండి మాట్లాడుతూ.. గ్రామాలకు గత బీఆర్ఎస్ సర్కార్ నయా పైసా ఇవ్వలేదని, కేంద్రం ఇచ్చిన నిధుల ద్వారే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గ్రామాలను అందంగా తీర్చిదిద్దిన సర్పంచిలను బీఆర్ఎస్ రోడ్డున పడేసిందని విమర్శించారు.



## బుడ్డరఖాన్‌లో రేవంత్ మాటలు

### బడ్జెట్ నిరాశ కల్పించిందన్న కేటీఆర్

- అన్నదాతలకు భరోసా ఇవ్వని బడ్జెట్
- రుణమాఫీకి బడ్జెట్‌లో మొండిచేయి
- బడ్జెట్‌పై హరీష్‌రావు పెదవివిరుపు
- కాంగ్రెస్‌ది పూర్తిగా తిరోగమన బడ్జెట్
- హామీలను నెరవేర్చాలని చిత్తశుద్ధి లేదు
- నిరుద్యోగులను, యువకులకు ప్రభుత్వం మోసం
- సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శ



తెలంగాణ సర్కారు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశజనకంగా ఉందని రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. సికింద్రాబాద్‌లో శనివారం జరిగిన సనత్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.

హైదరాబాద్,ఫిబ్రవరి10: రాష్ట్రంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు రూ.1.25 లక్షల కోట్లు అవసరమవుతాయని, కానీ బడ్జెట్ లో మాత్రం కేవలం రూ.53 వేల కోట్ల మాత్రమే కేటాయించారని కేటీఆర్ విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి బుడ్డర్‌ఖాన్‌లా మాట్లాడుతున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రతి కరెంటు మీటర్‌కు 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇవ్వకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ జల హక్కులను కృష్ణాబోర్డుకు అప్పగించడాన్ని నిరసిస్తూ 13న నల్లగొండలో పెద్ద ఎత్తున సభ నిర్వహిస్తున్నామని చెప్పారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ తీవ్ర నిరాశ పరిచిందని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ... ప్రజాపాలన అభాసుపాలు అయ్యిందని చెప్పారు. అన్నదాతలను ఆగం చేసే విధంగా బడ్జెట్ ఉందన్నారు. అంకెలను మార్చి ఆంక్షలు పెట్టే విధంగా బడ్జెట్ ఉందని హరీశ్ రావు మండి పడ్డారు. వ్యవసాయ రంగానికి కేటాయించిన రూ. 19 వేల కోట్ల నిధుల్లో రైతు భరోసా ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. రైతు భరోసాకు రూ.22 వేల కోట్ల రూపాయలు అవసరమని తెలిపారు.

మిగతా 2లో..

# సంపాదకీయం

## భారతరత్నాలతో పెరిగిన బిజెపి గౌరవం !

ఈయేడు భారతరత్నలు ప్రకటించిన ఐదుగురూ విభిన్న పద్ధతుల్లో దేశానికి ఎనలేని సేవలు అందించిన వారే. వారిని గుర్తించకున్నా..వారి గౌరవానికి ఎక్కడా లోటు లేదు. అయితే భారతరత్నలు ఇచ్చి గౌరవిం చుకోవడం ద్వారా వారి సేవలను మననం చేసుకునే అవకాశం వచ్చింది. ఇది ఓ రకంగా మోడీ దూరదృష్టి కి నిదర్శనంగా చూడాలి. పివి నరసింహారావు ప్రధానిగా దేశ గమనాన్ని గతిని మార్చారు. ఇవాళ మనం ఆర్థిక సంస్కరణలతో ప్రపంచం ముందు తల ఎత్తుకుని తిరుగుతున్నామంటే ..అందుకు పివి దక్షతే కారణం. కానీ ఆయనను గుర్తించడంలో సోనియా నయకత్వం అంగీకరించలేదు. పదేళ్లపాటు యూపిఎ పాలన ఉన్నా..పివిని ఏనాడూ స్మరించలేదు. పివిని బతికి ఉండగానే అవమానించిన ఘనత సోనియా నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీది. ఆయన మరణిస్తే అవమానకరంగా వ్యవహరించిన దుర్మార్గాన్ని ప్రజలు అప్పుడే మరచిపోలేదు. ప్రధానిగా, కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న పివి చనిపోతే ఎంత దారుణంగా వ్యయహరించి, ఆయన భౌతిక కాయాన్ని కాంగ్రెస్ కార్యాలయంలోకి కూడా తీసుకుని రాకుండా చేశారు. హైదరాబాద్‌కు తిప్పిపంపారు. ఇంతటి ఘోరాన్ని చేసిన కాంగ్రెస్ ఆ తరవాత అంతకుమించిన ఫలితాలన్ని అనుభవించింది. పుట్టగతులు లేకుండా పోయింది. ఈ సందర్భంలో ఆలస్యంగా అయినా పివిని గౌరవించిన ఘనత బిజెపికి, ప్రధాని మోడీకి దక్కుతుంది. ఆయన సేవలను స్మరించుకునే అవకాశాన్ని ప్రజలకు ఇచ్చింది. అయితే పివికి భారతరత్న ఇవ్వడం వెనక బిజెపి రాజకీయం ఉందని కొందరు చెప్పవచ్చు. అయినా పివిని గౌరవించడం అంటే భారతదేశాన్ని గౌరవించుకోవడం అన్నది వారు గుర్తించాలి. పివి చేసిన సేవలకు ఎంతటి ఉత్తమ పురస్కారం ఇచ్చినా తక్కువే. అయితే కొందరు చెబుతున్నట్లుగా తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా బలపడేందుకు బిజెపి చేస్తున్న యత్నాలు ఫలిస్తాయా అన్నది రేపటి ఎన్నికల ఫలితాలను బట్టి తేలనుంది. ఇండియా టుడే సర్వే ప్రకారం తెలంగాణలో బిజెపికి నాలుగు సీట్లలో 3 వస్తాయని పేర్కొంది. ఇక ఎపిలో టిడిపి బలం పుంజుకుంటుందని సర్వే తేల్చింది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే టిడిపికి 17 ఎంపి సీట్లు వస్తాయని తెలిపింది. అలాగే బిజెపి మరోమారు కేంద్రంలో అధికారంలోకి వస్తుందని కూడా తెలిపింది. ఇదంతా కూడా పివికి భారతరత్న ఇవ్వడానికి ముందే జరిగిన సర్వే. అయితే కాంగ్రెస్ మరింతగా బలహీన పడడం, ఇండియా కూటమి లుకలుకలతో ఒక్కొక్కరే జారుకోవడంతో కాంగ్రెస్ ఇప్పట్లో కోలుకోవడం కష్టమే. ఈ క్రమంలో తాజాగా ప్రకటించిన భారతరత్న పురస్కారాలు బిజెపికి మేలు చేస్తాయనడంలో సందేహం లేదు. పివి లాంటి వారిని భారతరత్నతో గౌరవించిన వారికి మేలు జరిగితే తప్పులేదు. అయోధ్య రామాలయ నిర్మాణం, భారతరత్నలు బిజెపి పట్ల సానుకూలత పెంచే అవకాశం ఉంది. ఏదైనా బిజెపి మాత్రమే చేయగలదన్న భావన ప్రజల్లో ఇప్పుడు బలంగా ఉంది. ప్రధానంగా పివికి భారతరత్న ప్రకటించడంతో తెలుగు రాష్ట్రాల ప్రజల్లో ఆనందాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. పివికి ఇచ్చిన గౌరవంతో ప్రజల్లో బిజెపి పట్ల సానుకూ లత వ్యక్తం అవుతోంది. అలాగే స్వామినాథన్‌కు భారతరత్న కూడా మేధావుల్లో అద్భుత స్పందన వస్తోంది.రామాలయం తరవాత తీసుకున్న నిర్ణయాలు ప్రజల్లో బిజెపి పట్ల సానుకూల ధోరణి ప్రదర్శించే లా చేస్తున్నాయి. అద్వానీకి భారతరత్న కూడా చాలామందిలో ఆనందం వ్యక్తం అయ్యింది. చరణ్ సింగ్‌కు భారతరత్న ప్రకటించడంతో జాట్లలో కూడా ఆదరణభావం పెరిగింది. ఓ రకంగా చెప్పాలంటే బిజెపి ఏలుబడిలోనే కొంత గౌరవం పెరిగిందని చెప్పాలి. భారతరత్న పౌరపురస్కారాల ప్రారంభం తరువాత, మొట్టమొదటి భారతరత్న గౌరవం 1954లో నోబెల్ పొందిన శాస్త్రవేత్త సి.వి. రామన్‌కు దక్కింది. ఆ తరువాత, జాతీయోద్యమ కాలానికి చెందిన అనేకమంది ప్రముఖులకు, వివిధరంగాల మేధావులకు భారతరత్నలు ఇచ్చారు. వాజపేయి ప్రధానిగా ఉన్న కాలంలో సంగీతకళాకారులు పండిట్ రవిశంకర్, బిస్మిల్లా ఖాన్, భీమ్ సేన్ జోషి, అస్సాం ప్రజానాయకుడు గోపినాథ్ బోర్డోలోయి, నోబెల్ గ్రహీత అమర్త్య సేన్, సంపూర్ణ విప్లవ వాది జయప్రకాశ్ నారాయణ్.. తదితరులకు భారతరత్నలు అందాయి. నరేంద్రమోదీ తొలి పాలనలో వాజపేయి, మదన్‌మోహన్ మాలవీయకు భారతరత్నలు ఇచ్చారు. మాలవీయ జాతీయోద్యమ కాలపు ఉన్నతాశయాలు కలిగిన వ్యక్తి. ప్రణబ్ ముఖర్జీ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎదిగిన వారే. తాజాగా కర్పూరీ ఠాకూర్‌లను కూడా బీజేపీ భారతరత్నలతో సత్కరించింది.ఇక లాల్ కృష్ణ ఆద్వానీకి కూడా మొన్ననే భారతరత్నను ప్రకటించారు. రామాలయ ఉద్యమంలో ఆద్వానీ ముఖ్యపాత్ర వహించారు. మోదీ లేకపోతే రామాలయం సాధ్యమయ్యేది కాదన్న అభిప్రాయాన్ని ఎవరూ కాదనలేరు. నిరాడంబరత, నిజాయితీ, సిద్ధాంతనిబద్ధత కలిగిన కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇవ్వడంలో కూడా ఔచిత్యం ఉంది. దేశ సమాజంలో, ప్రజాజీవితంలో గుర్తింపు పొందినా రత్నాలు రానివారు ఎందరో. అందులో కొందరికైనా గుర్తింపు దక్కిందంటే అది బిజెపి చలవే. తమ జీవితాచరణ ద్వారా జనజీవితాన్ని, చైతన్యాన్ని మెరుగు పరచడానికి, మొత్తంగా సమాజగమనాన్ని ముందుకు నడపడానికి తోడ్పడినవారు ఎందరో ఉన్నారు. సమష్టి, సహకార జీవితాన్ని, శాంతి సామరస్యాలను, ఉదాత్తమైన విలువలను స్ఫురింపజేసేవారు స్ఫూర్తిదాతలు. అభిప్రాయ భేదాలు ఉన్నప్పటికీ, వ్యక్తిత్వంలో,చిత్తశుద్ధిలో అందరికీ ఆమోదయోగ్యులుగా ఉండేవారు జాతి ఇచ్చే ఉన్నత గౌరవానికి అర్హులు. గౌరవప్రతిష్ఠలకు సంబంధించి భారతరత్నాలను చూసినప్పుడు దేశం గౌరవం పెరుగుతుంది. కొందరికి అప్పనంగా భారతరత్నలు ప్రకటించారు. వారి పేర్లు ప్రకటించి వారిని తక్కువ చేసుకోవడం సరికాదు. కానీ తాజాగా ప్రకటించిన ఐదుగురు భారత రత్నాల్లో నిజమైన రాత్నాలని చెప్పకతప్పదు.



# ఐదేళ్లలో దేశంలో అనేక రంగాల్లో అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

జీ-20కి అధ్యక్షత వహించే అవకాశం భారత్‌కు దక్కిందని, వ్యవస్థలు మారినా దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తి ఎప్పుడూ మారదని చెప్పారు. కరోనా సమయం లో కూడా దేశ కార్యక్రమాలు ఆగిపోనివ్వలేదని దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించారని కొనియాడారు. ఆ సమయంలో ఎంపీలు సైతం తమ నిధులను వదులుకున్నారని పేర్కొన్నారు. అందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. దేశానికి మరోసారి తీర్మానాలను జాతి పాదాల చెంత అంకితం చేసే అవకాశం వచ్చింది. ఈ ఐదేళ్ల దేశంలో జరిగిన సంస్కరణలు, పనితీరు, పరివర్తనలతో కొత్త నమ్మకం పెరుగుతోంది.'ఈ ఐదేళ్లు దేశంలో రిఫామ్, పర్‌ఫామ్, ట్రాన్స్‌ఫామ్ సంబంధించినవి. సంస్కరణలు, పనితీరు కారణంగా జరిగిన పరివర్తనను మనం చూడగలుగుతున్నాం. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం సీట్లు రిజర్వ్ చేసే చట్టాన్ని 17వ లోక్‌సభ హయాంలో ఆమోదించాం. కొత్త పార్లమెంట్ లో ఆమోదించిన తొలి బిల్లు కూడా ఇదే. సభ తీసుకున్న అత్యంత ముఖ్యమైన నిర్ణయాల్లో ఇది ఒకటి. మహిళలకు వారి హక్కులను కల్పించాలనేదే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని నరేంద్ర మోదీ అన్నారు. మూడో దఫా ప్రభుత్వంలో మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. తమ పాలనలో దేశ ప్రజల్లో విశ్వాసం పెరిగిందని ప్రధాని మోదీ అన్నారు. గత ఐదేళ్లలో అద్భుతమైన మార్పులు ఆవిష్కరణలు తీసుకువచ్చామని చెప్పారు. దేశాన్ని తామెప్పుడూ వెనకడుగు వేయనివ్వలేదన్నారు. 'ఎన్నో ఏళ్ల కల అయిన కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించుకున్నాం. కరోనా లాంటి విపత్కర పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొన్నాం. జీ20 సమావేశాన్ని నిర్వహించడం వల్ల భారత్ ప్రతిష్ట పెరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మార్పు కనిపిస్తోంది. పేపర్‌లెస్ పార్లమెంట్, డిజిటలైజేషన్ సభ్యులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. గత పదేళ్లలో దేశంలో ఉత్పాదకత పెరిగింది. ఈ టర్ములో పార్లమెంట్ సమావేశాల్లో చేసిన అనేక సంస్కరణలు గేమ్ చేంజర్లుగా మారాయి. ఉగ్రవాద నిర్మూలనకు తీసుకున్న చర్యల వల్ల కాశ్మీర్‌లో శాంతి పెరిగింది' అని మోదీ తెలిపారు. బీజేపీ పాలనలో అద్భుత ప్రగతి, దేశ ప్రజల ఆత్మవిశ్వాసం పెరిగిందన్నారు ప్రధాని మోదీ.ఐదేళ్లలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. ఐదేళ్లలో దేశంలో ఉత్పాదకత భారీగా పెరిగిందని చెప్పారు. కరోనా విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొని దేశ ప్రజలను కాపాడామన్నారు. కరోనా సమయంలో ఎంపీలు తమ జీతాను ప్రజలకిచ్చి వారిలో ఆత్మవిశ్వాసం పెంచారని ప్రధాని మోదీ అన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అనేక చర్యలు చేపట్టామన్నారు. ఎన్ని విపత్తులు వచ్చినా దేశంలో అభివృద్ధి ఆగలేదని ప్రధాని మోదీ అన్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం ప్రతి ఒక్కరి ఆకాంక్ష అని, కోట్లాదిమంది భారతీయుల కల అని హోంమత్రి అమిత్ షా అన్నారు. బాలక్ రామ్ ప్రాణప్రతిష్ఠ వేడుకలపై లోక్‌సభలో శనివారం చర్చ చేపట్టారు. ఈసందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. శ్రీరాముడు లేని భారత్‌ను ఊహించుకోలేమన్నారు. అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ జరిగిన జనవరి 22వ తేదీ వేల సంవత్సరాల పాటు చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు.అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట అంశంపై ఇవాళ లోక్‌సభలో స్వల్ప కాలిక చర్చ జరిగింది. ఆ చర్చలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడారు. విష్ణు సంప్రదాయం ప్రకారమే ప్రధాని మోదీ .. అయోధ్య రామ ప్రతిష్టలో పాల్గొన్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రాణప్రతిష్ట వేడుక కోసం ప్రధాని మోదీ 11 రోజుల ఉపవాసం పాటించినట్లు చెప్పారు. ఆ సమయంలో ఆయన కేవలం కొబ్బరి నీళ్లు మాత్రమే తీసుకున్నట్లు వెల్లడించారు. విభిన్న భాషల్లో ఆయన రామభజన చేశారని, ఆ సమయంలో దేశవ్యాప్తంగా భక్తి ఉద్యమాన్ని నడిపించారని, కానీ ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని రాజకీయం చేయలేదని అమిత్ షా తెలిపారు. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో జైశ్రీరామ్ అని నినాదాలు చేశామని, ఇప్పుడు ఆలయాన్ని పూర్తిగా నిర్మించామని, అందుకే ఇప్పుడు జై సియా రామ్ అనాలన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోనే ఈ భక్తి యాత్ర సాగిందన్నారు. ఆగస్టు 5వ తేదీన అయోధ్యపై తీర్పు వచ్చిన తర్వాత దేశంలో అల్లర్లు జరుగుతాయని చాలా మంది టెన్షన్‌కు గురయ్యారని, ఆలయం నిర్మాణ సమయంలోనూ ఇలాగే ఆలోచించారని, కానీ మోదీ సర్కార్ చాలా శాంతియుతంగా ఆ కార్యక్రమాలను నిర్వహించినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు ఆగస్టు 5వ తేదీన ఇచ్చిన తీర్పును మనం గౌరవిం చాలన్నారు. అయోధ్యలో మందిర నిర్మాణం కోసం హిందూ సమాజం చాన్నాళ్లు పోరాడిందన్నారు. కేవలం రామమందిరాన్నే కాదు.. రామ సేతను కూడా ప్రధాని మోదీ నిర్మించారన్నారు. సుమారు 330 ఏళ్ల న్యాయపోరాటం తర్వాత రామ్‌లల్లా చివరకు తన నివాస స్థానానికి చేరినట్లు షా పేర్కొన్నారు. ప్రతి మతం, ప్రతి భాషలో రామాయణం ఉందన్నారు. షేక్ సదుల్లా మాష్‌కు చెందిన రామయన్ యే మాషి కూడా ఉందన్నారు. రాముడు లేదా రామచరిత్ర లేకుండా ఈ దేశాన్ని ఊహించలేమని షా అన్నారు. జనవరి 22వ తేదీ భవిష్యత్తు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. రామమందిర ఉద్యమం లేకుండా ఈ దేశంలో ఏ ఒక్కరూ చరిత్రను చదవలేరు. 1528 నుంచి ప్రతి తరం ఏదో ఒక రూపంలో ఈ ఉద్యమాన్ని చూసింది. ఐదు శతాబ్దాల పాటు జరిగిన ఈ సుదీర్ఘ పోరాటానికి తెర పడింది. అయోధ్య భూవివాదంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు లౌకికవాదాన్ని చాటిచెప్పింది. దేశం కలలుగన్న అయోధ్య ఆలయం మోదీ ప్రభుత్వ హయాంలో సాకారమైంది. అని కేంద్రమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. 'జనవరి 22న జరిగిన ప్రాణప్రతిష్ఠ.. నవ భారత ప్రయాణానికి నాంది. శ్రీరాముడి లేని భారతాన్ని ఊహించుకునేవారికి మన దేశం గురించి పూర్తిగా తెలియదు. కాంగ్రెస్‌ను ఉద్దేశిస్తూ వారు ఇంకా వలసవాద రోజుల్లోనే ఉన్నారు. చరిత్ర గురించి తెలుసుకోని వారికి ఎలాంటి గుర్తింపు ఉండదని అమిత్ షా అన్నారు. అయోధ్యలో నిర్మించిన ఎయిర్‌పోర్టుకు శ్రీరాముడి పేరు పెట్టాలని చాలా ప్రతిపాదనలు వచ్చాయని ఆయన తెలిపారు. కానీ, ప్రధాని మాత్రం మహర్షి వాల్మీకి పేరును సూచించారని, సమాజంలో అన్నివర్గాల వారికి సముచిత స్థానం కల్పించేందుకు ఆయన ఎల్లప్పుడూ కృషి చేస్తారని చెప్పారు.

## ఇండియా కూటమికి కేజ్రీవాల్ షాక్

మొదటిపేజీ తరువాయి..

చేయడంలో కీలక పాత్ర పోషించిన బిహార్ సీఎం నితీశ్ కుమార్.. ఉన్నట్లుండి ఈ కూటమి నుంచి వైదొలిగారు. అటు.. బెంగాల్ సీఎం మమత బెనర్జీ సైతం ఎన్నికల్లో ఒంటరిగానే పోటీలకు వెళ్లాలని నిర్ణయించారు. ఇప్పుడు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సైతం అలాంటి సంచలన నిర్ణయమే తీసుకుని.. కూటమికి దిమ్మతిరిగే షాకిచ్చారు. పంజాబ్‌లోని మొత్తం 13 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను తమ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రకటిస్తుందని కేజ్రీవాల్ తెలిపారు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పొత్తు ఉండదని ఈ ప్రకటనతో క్లారిటీ ఇచ్చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పంజాబ్‌లోని మొత్తం 13 స్థానాలు, చండీగఢ్‌లోని 1 స్థానంలో ఆప్ పోటీ చేస్తుందని చెప్పారు. కేజ్రీవాల్ చేసిన తాజా ప్రకటన మరింత గందరగోళాన్ని పెంచింది. ఈ దెబ్బతో ఇండియా కూటమి మరింత బలహీనతంగా తయారవుతుందని చెప్పుకోవడంలో సందేహం లేదు. అటు.. ఉత్తరప్రదేశ్ లో కూడా పరిస్థితి ఏంటనేది ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. ఈ రాష్ట్రంలో ఇక్కడ సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ మధ్య ఒప్పందం అయితే కుదిరింది. కానీ.. ఇండియా కూటమిలో భాగస్వామ్యం అయిన జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్‌దళ్.. ఎన్డీఏతో చేతులు కలపనున్నట్టు బలమైన ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. జయంత్ చౌదరి తాత, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్‌కు భారతరత్న ప్రదానం చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటి నుండి ఈ ప్రచారం ఊపందుకుంది. అదే జరిగితే మాత్రం.. ఆ రాష్ట్రంలో ఇండియా కూటమికి పెద్ద దెబ్బ తగిలినట్టే.

## అవినీతిపరుల 'అమృతకాలం' నడుస్తోంది

మొదటిపేజీ తరువాయి..

'రూ.777 కోట్లతో నిర్మించిన ప్రగతి మైదాన్ టన్నెల్ ఒక్క ఏడాదిలోనే పనికిరాకుండా పోయింది. అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఎ÷-లానింగ్'తో కాకుండా 'మోడలింగ్'తో ముందుకెళ్తున్నారు. మరోవైపు.. ఈడీ, సీబీఐ సంస్థలు అవినీతిపై కాకుండా ప్రజాస్వామ్యంపై పోరాడుతున్నాయి' అని ఆరోపించారు. సెంట్రల్ ఢిల్లీని నగర తూర్పు ప్రాంతాలతో అనుసంధానం చేస్తూ.. 'ప్రగతి మైదాన్ ఇంటిగ్రేటెడ్ ట్రాన్సిట్ కారిడార్ ప్రాజెక్ట్' చేపట్టారు. ఇందులో భాగంగా 1.3 కి.మీ. పొడవైన సొరంగం, ఐదు అండర్‌పాస్‌లు నిర్మించారు. 2022 జూన్‌లో ప్రధాని మోదీ వీటిని ప్రారంభించారు. అయితే, టన్నెల్‌లో నీళ్లు నిలిచిపోవడం, పగుళు రావడం వంటి అనేక లోపాలు వెలుగుచూశాయని.. పనుల్లో జాప్యం, నిర్వహణ లేమి కారణంగా సమస్యలు తలెత్తినట్లు ఢిల్లీ ప్రజాపనుల విభాగం(పీడబ్ల్యూడీ) పేర్కొంది.



దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia.
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

టెండర్ నం.N-SG-36-2023-24-R-28 & N-SG-36-2023-24-F-29 తేది: 08.02.2024

PUB/0127

భారత రాష్ట్రపతి తరపున, సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్/నాందేడ్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, నాందేడ్ వారు క్రింద పేర్కొన్న పనుల కోసం **ఇ-టెండరింగ్** ద్వారా **01.03.2024 15.00 గం॥ల** వరకు ఓపెన్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం. 01 **టెండర్ నం:** N-SG-36-2023-24-R-28 **పని పేరు:** Lc. 81 (SVW), LC 115 ( Washim), LC 97(SCO), LC 24 ( WDN-PRLI), LC 17 (GNH-WDN), LC 08(PKNS-GNH), LC 150 ( MTDI-MGC), LC 11(KNVT-ADB), LC 29 ( KNVT-ADB) LC 47 DLB-AWB వద్ద డిజి సెట్‌ను ఏర్పాటు చేయడం ద్వారా రిలయబుల్ విద్యుత్ సరఫరాను అందించడం. **సుమారు విలువ (రూ.)** : 11,60,390/- **బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ (రూ.)** : 23,200/-. **పూర్తి చేసే కాలం:** 06 నెలలు. **టెండర్ ఫారమ్ ధర (రూ.)** : నిల్

క్ర.సం. 02 **టెండర్ నం:** N-SG-36-2023-24-R-29 **పని పేరు:** నాందేడ్ డివిజన్ మీదుగా పూర్ణ స్టేషన్‌లో ఫ్రైట్ ఎగ్జామినేషన్‌లో FOIS టెర్మినల్ కనెక్టివిటీని అందించడం **సుమారు విలువ (రూ.)** : 7,27,179.40/- **బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ (రూ.)** : 14,600/-. **పూర్తి చేసే కాలం:** 06 నెలలు. **టెండర్ ఫారమ్ ధర (రూ.)** : నిల్

పై టెండరు **01.03.2024న 15.00 గం.కు** మూసివేయబడుతుంది.

A0152 సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, నాందేడ్

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా https://www.scr.indianrailways.gov.in దర్శించండి



# లోక్‌సభ ఎన్నికలకు ముందే సీఏఏ అమలు

మొదటిపేజీ తరువాయి..

వచ్చిన శరణార్థులకు పౌరసత్వం అందించే చట్టం అని అమిత్ షా పేర్కొన్నారు. .గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2024లో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. సీఏఏ సహా అనేక రాజకీయ అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కు పైగా సీట్లు వస్తాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు.ఈసారి 400కు పైగా సీట్లు సాధించి ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీయే వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై సస్పెన్స్ ఏమీ లేదని.. ఈసారి కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలన్నీ విపక్ష స్థానంలోనే ఉంటాయన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 370ని తమ ప్రభుత్వం రద్దు చేసిందని.. ఈ కారణంగానే దేశ ప్రజలు బీజేపీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కు పైగా సీట్లు ఇచ్చి ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు. జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్డి), శిరోమణి అకాలీదళ్ (ఎస్ఎడి), మరికొన్ని ప్రాంతీయ పార్టీలు జాతీయ ఎన్డిఎ కూటమిలో చేరడంపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు షా స్పందిస్తూ.. బీజేపీ కుటుంబ నియంత్రణను నమ్ముతోందని అన్నారు. కానీ రాజకీయాల్లో కాదన్నారు. పొత్తులపై చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రపై స్పందించిన అమిత్ షా.. 1947లో దేశ విభజనకు కాంగ్రెస్ పార్టీనే కారణమని, ఇలాంటి పాదయాత్రను కొనసాగించే హక్కు నెహ్రూ-గాంధీ వారసులకు లేదన్నారు. పార్లమెంట్‌లో శ్వేతపత్రం విడుదల చేయడంపై ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన అమిత్ షా.. 2014లో అధికారం కోల్పోయిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ కూటమి దేశం ముందు ఎలాంటి గందరగోళ పరిస్థితిని మిగిల్చిందో తెలుసుకునే హక్కు దేశానికి ఉందన్నారు. 2014లో ఆర్థిక వ్యవస్థ దారుణంగా ఉందన్నారు. ఎక్కడ చూసినా అవినీతి, మోసాలే ఉన్నాయన్నారు. ఇప్పుడు భారతదేశం ఆర్థికంగా పురోగమిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. 10 సంవత్సరాల తర్వాత తమ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించిందన్నారు. భారీ స్థాయిలో విదేశీ పెట్టుబడులు తీసుకువచ్చిందన్నారు. ఎక్కడా అవినీతి జరుగలేదన్నారు. అందుకే ఇప్పుడు శ్వేతపత్రం విడుదల చేశామని చెప్పారు కేంద్రమంత్రి.

ఇదే సమయంలో రామమందిరం గురించి కూడా అమిత్ షా ప్రస్తావించారు. రామ జన్మ భూమిలో గుడి కట్టాలన్నది 500 ఏళ్లుగా ప్రజల డిమాండ్ ఉందని, కానీ బుజ్జగింపు రాజకీయాలు, శాంతిభద్రతలను నెలకొల్పే ఉద్దేశంతో రామమందిర నిర్మాణానికి అవకాశం ఇవ్వలేదన్నారు. కానీ, ఇప్పుడు తమ ప్రభుత్వం రామ మందిరాన్ని పూర్తి చేసిందని చెప్పారు. పౌరసత్వ (సవరణ) చట్టం 2019లో రూపొందించడం జరిగింది. ఈ చట్టాన్ని లోక్‌సభ ఎన్నికలకు ముందు భారతదేశం అంతటా అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అమిత్ షా తెలిపారు. ఈ చట్టానికి సంబంధించి నియమాలు జారీ చేస్తామన్నారు. ఈ చట్టంపై ముస్లిం సమాజానికి తప్పుడు సమాచారం ఇస్తున్నారని, రెచ్చగొడుతున్నారని అన్నారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌లలో హింసను ఎదుర్కొని భారతదేశానికి వచ్చిన వారికి పౌరసత్వం ఇవ్వడానికి మాత్రమే అమలు చేయడం జరుగుతోందన్నారు. ఈ చట్టం ద్వారా ఎవరి పౌరసత్వం హరించేది లేదని స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికలకు ముందే అమల్లోకి వస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. కాంగ్రెస్ నాయకులు దేశాన్ని విభజించినప్పుడు.. మన పొరుగు దేశాల్లో కొందరు క్రైస్తవ మైనారిటీలు మిగిలిపోయారన్నారు. వాళ్లు ఆ దేశాల్లో దౌర్జన్యాలను ఎదుర్కొన్నప్పుడు.. భారత్‌లోకి వాళ్లను ఆహ్వానిస్తామని, పౌరసత్వం కూడా ఇస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ.. ఇప్పుడు వాళ్లు వెనకడుగు వేస్తున్నారని, దీనిపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అమిత్ షా విమర్శించారు.

PUBLIC NOTICE

This to inform to the general public at large that, Rafath Yasmeen W/o Khaja Mujeebuddin R/o II. No. 13-87/1, Shadnagar, Dasnapur, Mdl; Mavala, Dist. Adilabad is the owner of Open area House bearing G.P. No. 15-94 (old), 13-11(new) after mutation G.P. Door No. 13-114/1 on Part of Plot No. 81, out of which half sold area measuring 25' x 45'-1125 Sq Fts, in Sy. No. 8/3 (Northern Portion), situated at Shadnagar, locality of Village Dasnapur, G.P. & Mdl; Mavala, Dist. Adilabad within the limits of Adilabad Municipality.

That, the original link document No. 3196/2005 is been lost.

If anyone has any claim, right, title or interest of any kind in the said property, they may contact the undersigned within 15 days of the publication of this Notice, with all documents of claim and title. If any one finds the above document kindly handover to undersigned.

If no objection is received within 15 days, and if any claim and objection arise, it shall be deemed to have been waived

Bipin Kumar Patel
Advocate,
ADARSH Building, N.H.No.7,
Adilabad
Cell: 9440005500

Dt: 09-02-2024

# బుడ్డరఖానలో రేవంత్ మాటలు

మొదటిపేజీ తరువాయి..

రైతు రుణమాఫీకు బడ్జెట్లో మొండి చేయి చూపారని హరీశ్ రావు మండిపడ్డారు. రైతు బీమాకు కేటాయింపులు ఎక్కడ ? అని నిలదీశారు. పంటలకు బోనస్ ఇస్తామని చెప్పిన మాటలు బోగస్‌గా మారాయని ఆరోపించారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేసిందన్నారు. అసెంబ్లీలో ప్రభుత్వం అబద్దాలు చెబుతోందని విమర్శించారు. 24 గంటల కరెంట్ సరఫరాను రాష్ట్రంలో ఎక్కడ ఇస్తున్నారో చూద్దాం పదండి.. లాగ్ బుక్‌లు పరిశీలిద్దాం రావాలని సవాల్ విసిరారు. ఆరు గ్యారంటీలపై చట్టం చేస్తామని చెప్పారని.. అసెంబ్లీ రెండు సమావేశాలు అయిపోతున్నాయి ఎక్కడ చట్టం. ? చేశారని ప్రశ్నించారు. వంద రోజుల్లో హామీలు అమలు చేయలేమని కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు ఎత్తేసిందన్నారు. కాంగ్రెస్ పచ్చి అబద్దాలు చెబుతోందని ఆక్షేపించారు. జనవరి నెల ఆసరా పింఛన్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిందని ధ్వజమెత్తారు.బడ్జెట్ లో నిరుద్యోగ భృతి ప్రస్తావనే

లేదన్నారు. ఉద్యోగులకు పీఆర్సీ, పెండింగ్ డీఏలు ఇవ్వాల్సి ఉన్నా.. వాటికి నిధుల కేటాయింపుపై ప్రస్తావనే లేదని హరీశ్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రజా దర్బార్‌ను ప్రతిరోజూ నిర్వహిస్తామని చెప్పారని.. కానీ అలా జరగడం లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ వాగ్దానాలుగానే మిగిలిపోయాయని ఆరోపించారు. ఎన్నికల్లో ప్రకటించిన హామీలపై ప్రజలకు నమ్మకం కలిగించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా తిరోగమన బడ్జెట్ అని.. ఆరు గ్యారంటీలను అకెక్కించే బడ్జెట్ అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శించారు. సూర్యాపేటలో మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై విరుచుకుపడ్డారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని నేటితో తేలిపోయిందన్నారు. ప్రభుత్వానికి ఐదు నుంచి 6 నెలల సమయం ఇవ్వాలని మా నేత కేసీఆర్ చెప్పారన్నారు. రైతులను చెప్పులతో కొట్టండి అనే మాట్లాడే అహంకారాన్ని ప్రశ్నించకుండా ఎలా ఉంటామని ప్రశ్నించారు. ఇలాంటి

మోసపూరిత బడ్జెట్‌ను దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ప్రవేశపెట్టలేదని విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ గెలుపును భుజస్కందాలపై మోసిన నిరుద్యోగులను, యువకులను ప్రభుత్వం నిండా మోసం చేసిందని దుయ్యబట్టారు. రూ.2లక్షల రుణమాఫీ ఒకేసారి చేస్తామన్న ప్రభుత్వం రుణమాఫీ ప్రస్తావనే బడ్జెట్‌లో తీసుకురాలేదన్నారు. రైతుబంధు రూ.15వేలు చేస్తామని, అన్ని పంటలకు రూ.500 బోనస్ ఇస్తామని ఇచ్చిన హామీలను వ్యవసాయ పద్దుల్లో ఎక్కడ కూడా ఆ ప్రస్తావనే లేదన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం వారిపై ప్రేమతో పెట్టలేదని.. వారి పర్సులు కొట్టేయడం కోసమేనన్నారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ రోజు నిజమయ్యాయన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న ప్రభుత్వం ఎక్కడ బ్జడెట్‌లో కేటాయింపులు చేయలేదన్నారు. ఏ పథకమైన బ్జడెట్లో ప్రవేశపెడితేనే వస్తాయన్న ఆయన ఆటోవాలాలకు ఇస్తామన్న రూ.12వేల ప్రస్తావన ఎక్కడా తెలేదన్నారు. ఆటో కార్మికులను అవమానించేకరంగా ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. అన్ని వర్గాలను మోసం చేసే విధంగాబడ్జెట్ ఉందన్నారు. దళితులు, గిరిజన అభివృద్ధిపై ఎక్కడా కూడా కేటాయింపులు లేవన్న ఆయన ఉన్న పథకాలను తీసేసి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచిందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా అందరికీ 200 యూనిట్ల విద్యుత్ బిల్లు మాఫీ అన్న ప్రభుత్వం, కొత్త దరఖాస్తులు తీసుకోవడం



ఎందుకని ప్రశ్నించారు. విద్యుత్ రంగ సంస్థల ద్వారా పథకాన్ని నేరుగా అమలు చేసే అవకాశం ఉందన్నారు. గృహజ్యోతి పథకానికి కేటాయించిన బ్జడెట్ రాష్ట్రంలో పావుల శాతం మందికి కూడా సరిపోవు అన్నారు. ఇంత దగాపూరిత మోసపూరిత బడ్జెట్ ఎప్పుడూ చూడలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసలు రంగు తెలంగాణ ప్రజలకు నేడు తెలిసిందన్నారు. తెలివి లేక అయినా లేదా.. మోసం చేయాలని ధోరణితోనే బడ్జెట్ ఉందన్నారు. ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలన్న జగదీశ్ రెడ్డి, గ్రామాల్లోకి వచ్చే ప్రభుత్వ ప్రజాప్రతినిధులను ఆరు గ్యారంటీ అమలుపై ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. ÷ూష్ట్ర ప్రయోజనాల కోసం కృష్ణాజాలపై హక్కును కాపాడుకోవాలన్న సోయి లేని కాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డ కాదు కదా యే గడ్డకు పోయినా గట్టెక్కలేరని జగదీశ్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేఆర్ఎంబీలో సంతకాలు పెట్టి అడ్డంగా దొరికిపోయారన్నారు. సంతకాలు పెట్టింది మాకు తెలవదనడం సిగ్గుచేటన్నారు. కృష్ణా జలాల విషయంలో ఎందుకు ఈ రోజు వరకు కేంద్రాన్ని అడగడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ దొంగతనాలను బయటపెట్టాలని నల్గొండ సభకు శ్రీకారం చుట్టామన్న జగదీశ్ రెడ్డి.. నల్లగొండ సభ పెడితే ఎందుకు భయపడుతున్నారో.. భుజాలు తడుముకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. కాళేశ్వరానికి పోతే కృష్ణా జలాల హక్కులు ఎలా వస్తాయో అర్థం కావడం లేదన్నారు. పంచాయితీ కృష్ణా జిల్లాలో అయితే గోదావరికి పోవడం ప్రజలు డైవర్ట్ చేయడం కోసమే అన్నారు. కాంగ్రెస్ దొంగ వేషాలను బయటపెట్టాలని నల్గొండ సభకు శ్రీకారం చుట్టామన్నారు. కృష్ణ నీటి విషయంలో కాంగ్రెస్ నేతలు దొరికిన దొంగలుగా అభివర్ణించారు. కృష్ణ అప్పులను కాపాడుకుంటే రైతులు వెంటపడి తరుముతారన్నారు. ఓటుకు నోటు కేసు విషయంలో ముఖ్యమంత్రి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. గతంలో విచారణ కొనసాగకుండా ఆపే ప్రయత్నం చేశారని, అధికారంలోకి రాగానే విచారణకు తొందరపెట్టి తప్పించుకుని బయటపడే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నిందితుడు అధికారంలో ఉంటే విచారణ సజావుగా సాగదన్నారు. అందుకే పక్క రాష్ట్రానికి బదిలీ చేయాలని సుప్రీంను ఆశ్రయించామన్నారు.

## కూలిన షోరూమ్ బిల్డింగ్ పైకప్ప

హైదరాబాద్,ఫిబ్రవరి10: రంగారెడ్డి జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. బిల్డింగ్ పైకప్పు ఊడి హోండా షోరూంలో పడ్డాయి. సిబ్బంది భయాందోళనతో బయటకు పరుగుతీశారు. అక్కడే ఉన్న కొత్త బైకులు ధ్వంసం అయ్యాయి. వివరాల్లోకి వెళితే శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గణెళిష్ కాంప్లెక్స్ భవనం నిర్మించి దాదాపు 40 ఏళ్ల అయ్యింది. బిల్డింగ్ పాత పడటంతో సరైన మరమత్తులు లేక శిథిలావస్థకు చేరింది. బిల్డింగ్ లోని గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న హోండా షోరూంలో ఒక్కసారిగా పైకప్పులు ఊడిపడ్డాయి. షోరూంలోని 8 వాహనాలు ధ్వంసం అయ్యాయి. సిబ్బంది వెంటనే బయటకు పరుగులు తీశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులకు ఇన్ ఫాం చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారిస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఆఫ్‌లైన్ టెండర్ నోటీసు

NIT No: 17 to 37/PA to EE/MLG/2023-24 తేది: 07.02.2024

**పనుల సంఖ్య:** 21 పనులు, **పనుల పేరు:** కల్వర్టులకు పెయింటింగ్ & వంతెన పనులు, **పని మొత్తం ECV విలువ:** 20.60 లక్షలు, **టెండర్ షెడ్యూల్‌ల కోసం దరఖాస్తును స్వీకరించడానికి తేదీ:** 09.02.2024 సా॥ 5.00 గం॥ల నుండి 16.02.2024 మ॥ 3.30 గం॥ల వరకు, **టెండర్లు తెరుచు తేదీ:** 16.02.2024 సా॥ 4.00 గం॥. టెండర్ షెడ్యూల్‌లు **EE(R&B)** డివిజన్, మిర్యాలగూడలో **09.02.2024** సా॥ 5.00 నుండి 16.02.2024 మ॥ 3.30 గం॥ల వరకు అందుబాటులో ఉంటాయి. టెండర్ యొక్క చెల్లుబాటు టెండర్ ప్రచురించబడిన తేదీ నుండి (07) రోజులు ఉంటుంది.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
R&B డివిజన్, మిర్యాలగూడ

DIPR R.O. No. : 2663-DP/CL/ADVT/1/2023-24, Date: 10-02-2024

# తాండూర్ కేజీబీపీ ఇంచార్జ్ ఎస్ఓను సస్పెండ్ చేయాలి



మంచిర్యాల, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి బ్యూరో): జిల్లాలోని తాండూర్ మండలం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ (కేజిబివి) హిందీ సిఆర్టి, ఇంచార్జ్ ఎస్ఓ సుమన ఇష్టానుసారంగా కేజీబీవీ లోనే సోషల్ మీడియా, యూట్యూబ్ లో రిల్ చేస్తూ, కేజిబివి పాలనను గాలికి వదిలేసిందని, వెంటనే ఇంచార్జ్ ఎస్ఓ సుమన, కేజిబివి సిబ్బందిని సస్పెండ్ చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పాల్సిన సిబ్బందే, విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా, సోషల్ మీడియా, యూట్యూబ్ కే పరిమితమయ్యారని ఆరోపించారు. కేజీబివిలో వర్కర్స్ తో పనిచేయాల్సింది పోయి, విద్యార్థులతోనే అనేక పనులు చేయించడం, సరైన సమయానికి పాఠశాలకు రాకుండా, సంతకం పెట్టుకొని, స్కూల్ పైకి వెళ్లి, సోషల్ మీడియా, యూట్యూబ్ లో వీడియో రిల్ తీసుకొని, ఇంటికి వెళ్లడం చేస్తున్నారని ఆరోపించారు. తరగతి గదిలో సెల్ఫోన్లు వాడకూడదని ప్రభుత్వం జీవో విడుదల చేసినప్పటికీ దాని లెక్కచేయకుండా తరగతి గదిలోనే రీల్ చేయడం, విద్యార్థులతోనే వీడియోలు తీయించడం చేస్తున్నారని, దీంతో విద్యార్థుల బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు దగ్గర పడుతుండగా విద్యార్థుల రికార్డులపై సంతకం చేస్తూ, దానిని సైతం వీడియో తీసి సోషల్ మీడియా, యూట్యూబ్ లో పెట్టడం జరిగిందని, ఇదే కాకుండా అదే పనిగా వీడియో లు తీస్తూ, విద్యార్థులతో సైతం తీయించుకుంటూ, విద్యార్థులను పట్టిం చుకోకుండా, గా లికి వదిలేసి, వారి బంగారు భవిష్య త్తును నాశ నం చేస్తుందని ఆరోపించారు. పదవ తరగతి, ఇంట ర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతున్న సమ యంలో ఇలాం టివి పాడుతున్న కేజిబివి ఎస్ఓ, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకొని, ఇలాంటి పురాతకం కాకుండా చూసు కోవాలని కోరారు. లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు టివియువి రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్, విజెఎస్ జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు జుమ్మిడి గోపాల్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సల్మాన్ పాషా, టీవీఎస్ జిల్లా అధ్యక్షుడు రేగుంట క్రాంతి కుమార్ లు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షే మ పథకాలు ప్రతీ ఇంటికి తీసు కుని వెళ్లాలి

**మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకురాలు సుహాసిని**




ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి) కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తు న్న అభివృద్ధి, సంక్షేమ పథకా లను ఇంటింటికీ వెళ్లి వివరించే బాధ్యత కార్యకర్తలపై ఉందని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మా జీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్, శక్తి వందన్ కార్యక్రమం




రాష్ట్ర సమన్వయ కర్త సుహాసిని రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన శక్తి వందన్ అభియాన్ వర్క్ షాప్ కి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాయకు లు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి పార్టీని భూత్ స్థాయిలో బలోపేతం చేసి,నారి శక్తి వందన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పార్టీ నిర్మల్ జిల్లా అధ్య క్షులు అంజు కుమార్ రెడ్డి, పార్ల మెంట్ కన్వీనర్ భూమయ్య, జిల్లా ప్రదాన కార్యదర్శి రాజేశ్వ ర రెడ్డి, మహిళా మోర్చా అధ్య క్షురాలు రజినీ వైద్య, జిల్లా ఉ పాధ్యక్షురాలు అలివేలు మంగ తదితరులు ఉన్నారు..

## అంబేద్కర్ యువజన సంఘంనిర్మల్ పట్టణ కమిటీఎన్నికలను జయప్రదం చేయండి .



నిర్మల్ ఫిబ్రవరి 10 ( ప్రజాజ్యోతి) అందరికీ జై భీమ్ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అవిలయ్య ఆదేశానుసారం అంబేద్కర్ యువజన సంఘం కమిటీల నిర్మాణంలో భాగంగా నిర్మల్ పట్టణ కమిటీ ఎన్నికను తేది 11/2/24మధ్యాహ్నం 12 గంటలకు టీఎన్జీవో భవనంలో కలదని ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంటోళ్ళ వెంకటస్వామి హాజర




వుతున్నారని కావున పట్టణంలోని ప్రతివార్డులకు చెందిన అంబేద్కర్ సంఘ సభ్యులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు వి.ప్రభాకర్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో కత్తి నవీన్, ఆదిత్య, ఆకాష్, చందు తదితరులు పాల్గొన్నారు

# మాజీ ప్రధాని పివీ నరసింహారావుకి భారతరత్న అవార్డు



రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి): మాజీ ప్రధాని పివీ నరసింహారావుకిబిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత రత్న అవార్డు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని క్యాతనపల్లి మున్సిపాలిటీ బీజేపీ కార్యాలయంలో శనివారం ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి పట్టణ అధ్యక్షులు వేముల అశోక్, బిజెపి రాష్ట్ర నాయకులు దుర్గం అశోక్ హాజరై మాట్లాడుతూ దేశాన్ని ప్రగతి బాట పట్టించి అపార మేధావిగా కీర్తి గడించిన తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు అని కాంగ్రెస్ అగ్ర నాయకత్వం మర్చిపోయిందని అన్నారు. ముఖ్యంగా నెహ్రూ వారసులు ఎప్పుడు చులకనగానే చూశారని చివరికి ఆయన మరణించిన అనంతరం భౌతికాయాన్ని కూడా చూడడానికి రాలేదంటే వారికి పీవీ నరసింహారావు పట్ల ఉన్న అభిప్రాయం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక సందర్భాలలో పీవీ నరసింహారావుని అవమానించగా ప్రస్తుతం బిజెపి నేతృత్వంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వంలో పార్టీతో సంబంధం లేకుండా పీవీ నరసింహారావు విశేష సేవలను గుర్తించి భారతరత్న పురస్కారంతో గౌరవించింది. బిజెపి ప్రభుత్వ చిత్తశుద్ధిని దేశ ప్రజలు స్వాగతి స్తుం డగా, కాంగ్రెస్ అగ్ర నాయకులు తలలు దించు కుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేష్. బిజెపి పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి మాసు సత్యనారాయణ, బిజెపి నాయకులు వైద్య శ్రీనివాస్, కుమ్మరి మల్ల న్న, రాంటేంకి ఉషన్న, ఊరుసన్న పాల్గొన్నారు

## నాగోబా ఆలయాన్ని దర్శించుకున్న బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి డా" ఈసవేని మనోజ్ యాదవ్

నిర్మల్ ఫిబ్రవరి 10 ( ప్రజాజ్యోతి)



ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ లో నెలకొన్న నాగోబా దేవాలయం ఒక చారిత్రాత్మక దేవాలయం అని తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి డా"ఈసవేని మనోజ్ యాదవ్ అన్నారు. శుక్రవారం రోజున అర్ధ రాత్రి జరిగిన ప్రత్యేక పూజ కార్యక్ర



మంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా డా"ఈసవేని మనోజ్ యాదవ్ గారు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఆదివాసి దేవాలయాలలో నాగోబా దేవాలయానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని అన్నారు. అనంతరం మెస్రం వంశీయులు డా"ఈసవేని మనోజ్ యాదవ్ ని ఘనంగా సన్మానించి నాగోబా ఆలయ ప్రసాదాన్ని మరియు క్యాలెండర్ ను అందించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో బైకన్ అశోక్ యాదవ్,శ్యామకూర నితీష్, కె.దేవేందర్, మెస్రం వంశీయులు,ఆదివాసి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# నోరు అదుపులో పెట్టుకో హరీష్
## లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి

**నిర్మల్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు , న్యాయవాది అల్లూరి మల్లారెడ్డి**



నిర్మల్ ఫిబ్రవరి 10( ప్రజా జ్యోతి) పివి నరసింహారావుని కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించడం పివీ కూతురుకు ఎమ్మెల్సీ ఇచ్చి గౌరవించామని చెప్పుకోవడం అతని అజ్ఞానానికి నిదర్శనం అంతేగాక వారికి బిజెపితో ఉన్న అంతర్గత అనుబంధాన్ని తెలియజేస్తుంది. కాంగ్రెస్ పార్టీ పీవీ నరసింహారావు కి ఇచ్చిన గౌరవం కంటే ఈ దేశంలో ఇంకే నాయకుడికి ఇవ్వలేదని, అంతే స్థాయిలో పీవీ నరసింహారావు కాంగ్రెస్ పార్టీకి ఈ దేశానికి సేవలందించారనే విషయాన్ని హరీష్ రావు గ్రహించాలి. పీవీ నరసిం హారావు కి కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఎమ్మెల్యేగా, రాష్ట్రంలో న్యాయశాఖ, దేవాదాయ శా ఖ, వైద్యశాఖ విద్యా శాఖ, చివరిగా రాష్ట్ర ముఖ్య మంత్రిగా కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించింది. అంతేగాక పార్ల మెంటు సభ్యులుగా ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ మంత్రివర్గంలో కేంద్ర హోం శాఖ, మానవ వనరుల శాఖ, రక్షణ శాఖ, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రిగా అవకాశం కల్పించడమే గాక చివరిగా ఈ దేశానికి ప్రధాని చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అనే విషయాన్ని హరీష్ రావు గారు గ్రహించాలి. హరీష్ రావు గారు మీ మామ అల్లుళ్లకు ఒకరు విమర్శించడం ఇంకొకరు అదే విషయాన్ని సమర్థించడం డ్రామాలు చేయడం అలవాటుగా మారింది, మీ మామ కేసీఆర్ పివి ని ప్రధానిగా ఉండి కూడా ఈ రాష్ట్రానికి ఏమి చేయలేని అస మర్థుడని పీవీ నరసింహారావుని విమర్శించిన విషయాన్ని ఒక్కసారి మననం చేసుకోండి. ఒక్కసారి పీవీ కూతుర్ని ఎమ్మెల్సీగా చేసినందుకే మీరు అంతగా ఫీల్ అయితే పీవీ గారిని ఎమ్మెల్యేగా, ఎంపీగా, రాష్ట్ర కేంద్ర మంత్రిగా, ముఖ్యమంత్రి ప్రధాన మంత్రిగా చేయడమే గాక పీవీ నరసింహారావు కుమారుడు పివి రంగారావుని ఎమ్మెల్యేగా, మంత్రిగా పివి రాజేశ్వరరావుని సికింద్రాబాద్ నుండి పార్లమెంటు సభ్యులుగా అవకాశం కల్పించిన మేము కాంగ్రెస్ పార్టీ ఎలా ఫీల్ కావాలి. హరీష్ రావు ఈరోజు నుండి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడడం మానేయండి ఏదైనా విషయం కూలంకషంగా తెలుసుకొని మాట్లాడటం నేర్చుకోండి ఇంకోసారి కాంగ్రెస్ పార్టీపై మిడిమిడి జ్ఞానంతో విమర్శిస్తే సమాధానం వేరేలా ఉంటుంది.

## తెలుగు బిడ్డ బహు భాష కోవిదుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు

నిర్మల్ ఫిబ్రవరి 10( ప్రజాజ్యోతి )



బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ ఈరోజు నిర్మల్‌లో మాట్లాడుతూ తెలుగు బిడ్డ బహు భాషా కోవిదుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడానికి బిజెపి హర్షం వ్యక్తం చేస్తు న్నది. తెలంగాణ బిడ్డగా ఉమ్మడి ఏపీ ముఖ్య మంత్రిగా కేంద్ర మంత్రిగా అనేక సేవలందించి దక్షిణాది నుంచి తొలి ప్రధానిగా రికార్డు సృష్టించడం జరిగింది అదేవిధ ంగా దేశంలో ఆర్థిక సంస్కరణలతో దేశాభివృద్ధికి పివి నరసింహారావు భూ సంస్కరణలతో పాటు విద్యారంగంలోనూ మార్పులు తీసుకువచ్చి తెలంగాణ ఆత్మగౌ రవాన్ని కాపాడిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారు కానీ సొంత పార్టీ అయినా కాంగ్రెస్లో ఆయనకు అడుగడుగున అవమా నాలు కల్పించి చివ రకు చనిపోయిన తర్వాత కూడా గాంధీభవనకు తీసుకపోకుండా కనీసం అధికార లాంఛనాలతో దహన సంస్కారాలు చేయకుండా అవమాన పర చడం జరిగింది కానీ ఇప్పుడు భారతరత్న ప్రకటిస్తే వర్షం వ్యక్తం చేస్తు న్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నది తెలుగు తేజం పివి కి జరిగిన అవమానానికి కారణమైన కాంగ్రెస్ పార్టీని పార్లమెంట్ ఎన్ని కల్లో తగిన గుణపాఠం చెప్పాల్సిందిగా ప్రజలకు కోరడం జరుగుతుంది

## 16 తేదీ నాడు దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్ సందర్భంగా ఉపాధి హామీ పిడి కార్యాలయంలో సమ్మె నోటీస్ ఇచ్చిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ .



నిర్మల్ ఫిబ్రవరి 10( ప్రజా జ్యోతి ) వ్యవసాయ కూలీలకు పని కల్పించడం కోసం చేపట్టినటువంటి ఉపాధి హా మీ పథకం ప్రారంభమై 18 సంవత్సరాలు పూర్తి అయింది. కూలీల వేతనా లు పెంచడంలో ఎన్డీఏ ప్రభుత్వ మోసకారితనము దాగి ఉంది. 2005లో ఉపాధి హామీ కూలి వేతనం రోజుకు 100 రూపాయలు ఉంటే ఈరోజు కూలి 272 రూపాయలు మాత్రమే ఉంది. పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా ఉపాధి హామీ కూలీల వేతనాలను బిజెపి సర్కార్ పెంచడం లేదు .పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి హామీ కూలిని రోజుకు 800 రూపాయలు చెల్లించాలని ,సంవత్సరానికి ?200 రోజులు పని దినాలు కల్పించాలని ,కోరిన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇవ్వాలని ,వారానికి ఒకసారి వేతనం చెల్లించాలని, కేరళ మాదిరిగా పట్టణాలలో కూడా ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరుతూ ఈరో జు ఉపాధి హామీ పీడీ ఆఫీసులో తెలంగాణ వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. 6 తేదీ సమ్మె సందర్భంగా ఉపాధి హామీ పనులు చేపట్టకూడదని విన్నవిం చడం జరిగింది. ఉపాధి హామీ కూలీలు ఫిబ్రవరి 16 నాడు ఉపాధి హామీ పనులకు వెళ్లకుండా గ్రామపంచాయతీల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి. నిర్మల్ మండల అధ్యక్షులు బరుకుంట గంగారం ,కార్యదర్శి చందుల సాయికిరణ్ పాల్గొ న్నారు. సమ్మె నోటీసు సూపరింటెంట్ కి ఇవ్వడం జరిగింది .

## ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం చ్ఛాత్ర యువ సంఘర్స్ సమితి ( సి వై ఎస్ ఎస్) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శీతక్కర్ అరవింద్ ఎన్నిక




నిర్మల్ ఫిబ్రవరి 10( ప్రజాజ్యోతి ఈరోజు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ సమక్షంలో చేరడం జరిగింది ఆయన మాట్లాడుతూ సంఘంలో జాయిన్ చేసుకు న్నందుకు సంతోషపడుతూ విద్యార్థి సంఘానీ బలోపతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ మాట్లాడుతూ : ఆమ్ ఆద్మీ పార్టీ కార్యక్రమాలను ఆకర్షిస్తామై పార్టీ లో చేరడం జరిగింది నాపై నమ్మకం నుంచి అనుబంధ సంఘం అయినటువంటి ( సి వై ఎస్ ఎస్ ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇవ్వడంతో నాకు చాలా సంతోషంగా ఉంది అన్నారు జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీబర్స్మెంట్స్ రాష్ట్ర సమస్యలపై మరియు బాసర ట్రిబుల్ ఐటీ విద్యార్థుల సమస్యలపై కొట్లాడుతానని ఈ సందర్భంగా తెలియజేశారు....ఈ కార్యక్రమంలో ద్యావర శెట్టి రవీందర్ నిర్మల్ టౌన్ కన్వీనర్ సోఫీ మహమ్మద్ ఇలియాస్ మైనార్టీ విభాగం టౌన్ ప్రెసిడెంట్ సోపి మహ మ్మద్ ఇమ్రాన్ మైనారిటీ జనరల్ ట్రైన్ సెక్రెటరీ ఎంఏ షాకీర్ తదితరులు పాల్గొన్నారు

## పీవీకి భారతరత్నతో సత్కరించడం అభినందనీయం



నేరడిగొండ ఫిబ్రవరి 10( ప్రజా జ్యోతి) : మాజీ ప్రధాని బహుభాషా కోవిదుడు , ఆర్థిక సంస్కరణల ఆధ్యుడు,మన తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు కి ఆలస్యంగా నైనా ఆయన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో సత్కరించడం సంతోష దాయకం, అని మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్, ప్రముఖ కవి,రచయిత, గడ్డం భీమ్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని అభినందించారు వారి సేవలకు కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పుర స్కారంతో గుర్తింపు ఇవ్వడం మంచి సాంప్రదాయం, వారితోపాటు హరిత విప్లవ పితామహుడు రైతులకు లాభసాటి మద్దతు ధరలకు నూతన వంగడాలను స్వామినాథన్ కమిటీ సిఫారసులు అందించిన సేవలకు ప్రముఖ శాస్త్రవేత్త స్వామినాథన్ ని కూడా భారతరత్న అందించడం, వారికి సరైన గుర్తింపునిచ్చి ఉదారతను చాటుకున్న ప్రభుత్వానికి ధన్యవా దాలు తెలుపుతూ, ఈ సందర్భంగా వారి సేవలను స్మరించుకుందాం, అని అన్నారు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గావ్ చలో అభియాన్ కార్యక్రమం



నేరడిగొండ ఫిబ్రవరి 10( ప్రజా జ్యోతి): గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సాబ్లే సంతోష్ సింగ్ ప్రవాసీ కార్యకర్తగా మండలంలోని కోరటికల్ గ్రామానికి వెళ్లి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నాడు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోథ్ అసెంబ్లీ కన్వీనర్ గిత్తే సూర్యకాంత్, బీజేపి సీనియర్ నాయకులు డాక్టర్ బాలాజీ, మాట్లాడుతూకేంద్రం చేసిన అభివృద్ధి పనులు, తీసుకొచ్చిన చారిత్రాత్మక నిర్ణయాలను వివరించడం జరిగింది, గ్రామస్థాయిలో పార్టీ స్థితిగతులను తెలుసుకొని, పోలింగ్ బూత్, పన్నా ప్రముఖ్ కమిటీల నియామకం, వాట్సాప్ గ్రూప్ నిర్వహణ, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన, గ్రామంలో నెలకొన్న సమస్యలు, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓట్ల శాతం పెంచడం ఎలా అనే వాటిపై సుదీర్ఘంగా చర్చించి పార్టీని ఎలా బలోపేతం చేయలో దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామస్తులు, బీజేపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు, తస్మాత్ జాగ్రత్త

**జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్**

## లోన్ ఆప్స్ ద్వారా అప్పు... మీ ప్రాణాలకు ముప్పు

**సైబర్ నేరగాళ్లు డబ్బు దోచేస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేయండి**

**ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల మోసాల్లో పడకుండా అప్రమత్తంగా ఉండాలి**

**ఎన్ సి ఆర్ పి పోర్టల్ డబ్ల్యు డబ్ల్యు డాట్ సైబర్ క్రైమ్ డాట్ జివో వి డాట్ ఇన్ లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు : జిల్లా ఎస్పీ**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 10:
సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఒక ప్రక టనలో తెలిపారు. ప్రస్తు తము అనేక రకాలు గా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడం జరుగు తుందని అవి జిల్లాలో పై స్థాయి అధికారుల ఫోటోలను వాట్సప్ డీపీ లుగా మార్చుకొని కింది స్థాయి ఉద్యోగులను డబ్బులు పంపమని వాట్సప్ మెసేజ్ లు చేయడం జరుగుతుంది. అలాంటి వాటిని ఎవరు నమ్మరాదని పై స్థాయి అధికారులు ఎవరూ డబ్బులు అడగరని గుర్తించుకోవాలని ఎస్పీ తెలిపారు. ఆన్లైన్ లోన్స్ గురించి లోన్స్ యాప్లను మీ ఫోన్ లో డౌన్లోడ్ చేసినప్పుడు మీ ఫోన్లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు మరియు మీ వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారు తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని ఆ వివరా లతో వేధింపులకు గురి చేస్తారు. తస్మాత్ జాగ్రత్త అని ఆన్లైన్ లోన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూ చించారు. లోన్ ఆప్స్ వేధింపులకు మీలో మీరే బాధ పడవద్దు, క్షణికావేశాలకు పోవద్దు. మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పండి మరియు 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

కస్టమర్ కేర్ నెంబర్ను సంబ oధిత వెబ్సైట్ నుండి మాత్రమే తీసుకోవాలి సైబర్ నేరగాళ్లు గూగుల్ నందు నకిలీ కస్ట మర్ కేర్ నెంబర్ నుంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని ఎస్పీ సూచించారు. లాటరీ కూపన్లో నమోదు చేసే ఫోన్ నెంబరు, మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరైనా ఈ తరహా మోసాల బారినపడితే 1930 కి ఫోన్ చేయాలని అన్నారు. తెలియని నెంబర్ నుంచి వాట్సాప్లో కానీ ఇంస్టాగ్రామ్ లో కానీ ఫేస్బుక్లో కానీ వీడియో కాల్ చేసి ఫోటోలను న్యూడ్ ఫోటో లుగా మార్ఫింగ్ చేసి మీ బంధువులకి ఫోన్ చేస్తాము ,ఫోటోలు పంపిస్తాం ,యు ట్యూబ్ లో అప్లోడ్ చేస్తాం అంటూ ఇబ్బంది పెడుతున్నారు. పార్ట్ టైం జాబ్ ఇస్తామని, లాటరీ వచ్చింది అనో, గిఫ్ట్ వచ్చిందనో, కేవైసి అప్డేట్ చేయాలని చెప్పి సైబర్ నేరగాళ్లు పర్సనల్ డీటెయిల్స్ తీసుకొని డబ్బు కాజేస్తున్నారు. ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల మోసాల్లో పడకుండా అప్రమత్తంగా ఉండడం అవశ్యకం అని ఎస్పీ తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలిపారు.

# గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయండి

**తెలంగాణ రైతు సంఘం**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి10:
నారాయణపేట జిల్లాదామరగిద్ద మండల పరిధిలోని లోకూర్తి, నర్సాపూర్ లో ఈనెల 16వ తేదీన జరుగు గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఇంటింటికీ కరపత్రాలు పంచు తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మాట్లా డుతూ మోదీ ప్రభుత్వం కేంద్రంలో అధి కారంలోకి రాక ముందు రైతాంగానికి అనేక హామీలు ఇచ్చింద న్నారు రైతులకు లాభసాటి వ్యవసాయం చేస్తా మని స్వామినాథన్ సిఫారసుల ప్రకారం పంటలకు మద్దతు ధరలు ఇస్తామని రైతులకు రుణమాఫీ చేస్తా మని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక హామీలు నెరవే ర్చకపోగా రైతులు వాడుతున్న ఫర్టిలైజర్ క్రిమి సంహారక మందులను, విత్తనాలను ధరలు పెంచి రైతు కు భారంగా చేసిందన్నారు పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం వల్ల వ్యవసాయ పెట్టుబడులు పెరిగి రైతులు మరింత అప్పుల ఊపులోకి నెట్టుకుపోయారని అన్నా రు. మూడు నల్ల చట్టాలు తీసుకొచ్చిందన్నారు. రైతుల నిరసనకు తలొగ్గి మూడు నల్ల చట్టాలను వెనక్కి వేసుకుంటున్నామని రాతపూర్వక హామీ ఇచ్చి ఇంత వరకు మూడు నల్ల చట్టలను వెనక్కి తీసుకోకపోగా నల్ల వ్యవసాయ చట్టాలు వెనక్కి తీసుకోవాలని చేసిన ఆందోళనలో రైతుల మీద పెట్టిన కేసులను ఎత్తివేస్తామని అదే రకంగా రైతు ఉద్యమ సంధర్భంగా చనిపోయిన రైతు కుటుంబాలను ఆదుకుంటామని రాత పూర్వక హామీ



నిచ్చి విస్మరిచిం దన్నారు దేశంలో బీజేపీ ప్రభుత్వం వచ్చి న తర్వాత పేదలు మరింత పేదలుగా మారి ధనికులు మరింత ధనికులుగా మారారు అన్నారు. స్వామినాథన్ సిఫారసులను అమలు చేసి గిట్టుబాటు మద్దతు ధరలు ఇవ్వాలని కోరుతూ జరుగు గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయా లని రైతులను కోరారు. కార్యక్రమంలో నాయకులు సంజీవ్, నర్సిహ్మా తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి ఓ వ్యక్తి మృతి

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి10:



నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో పురుగులమందు తాగి హన్మంతు (45) మృతి చెందాడు. ఈ సంఘటన మద్దూరు మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన హన్మంతు మద్యానికి బానిసై ఏలాంటి పని చేయకుండా జీవితంపై విరక్తి చెంది మన స్థాపానికి గురై పొలం దగ్గర పురుగుల మందు తాగాడు. చుట్టు పక్కల వారు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వెంటనే మద్దూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మె రుగైన వైద్యం కోసం నారాయణ పేట జిల్లా ఆసుపత్రికి తరలించి అక్కడ డాక్టర్లు చికిత్స చేసి మహబూబ్ నగర్ ఆసు పత్రి పంపినారు అక్కడ చికి త్స పొందుతూ మధ్యరాత్రి చనిపోయాడు. భార్య అనంతమ్మ పోలీస్ స్టేషన్లో తన భర్త మృతి పట్ల ఎలాంటి అను మానం లేదని పిర్యాదు చేశారు. పోలీస్ కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు పోలీసులు తెలిపారు.

# రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు ఈవీఎంలను సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 10:
రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు ఈవీఎంలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. రానున్న పార్ల మెంటు ఎన్నికల కోరకు ఈవీఎం గోడా న్ లో నిర్వ హిస్తున్న ఈవియం వివి ప్యాడ్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ ఎల్ సి)ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు ఈవీఎం లను సిద్ధం చేయాలని అన్నారు. ఈవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్ని కల సంఘం మార్గ నిర్దేశాల మేరకు ఎప్పటి కప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోడౌన్ ను క్షుణ్ణంగా తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడి ంచారు. అనం తరం గోడౌన్ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్.డి.ఓ. రాంచందర్ ,సిబ్బంది పాల్గోన్నారు.



# పారిశుద్ధంపై అవగాహన కల్పించిన మద్దూరు పంచాయతీ కార్యదర్శి వెంకటేష్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 10
నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన టువంటి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు మద్దూరు గ్రామపం చాయతీ లో గ్రామ ప్రత్యేక అధికారి శ్రీ బాబురావు సార్ (డిఈఈ) గారి ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించే ప్రత్యేక పారిశుద్ధంపై అవగాహన కల్పించి అవసరం ఉన్న చోట తరగతి గదులకు చెత్త డబ్బాలు డస్ట్ బిన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు అధికారులు పాల్గొన్నారు.

# పియు అధ్యాపకుడు శేకుంటి రవికుమార్ కు డాక్టరేట్

మానవపాడు,(ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 10.



పాలమూరువిశ్వ విద్యాలయంలో ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విభాగంలో గత 10 సంవత్సరాలకు పైగా అధ్యాపకుడిగా సేవలందిస్తున్న ఎస్ రవికుమార్కు డాక్టరేట్ పట్ట ప్రకటిస్తున్నట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షల నియం త్రణ అధికారి తెలియజే శారు. జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండలం, అమరవాయి గ్రామ నివాసి అయినా కీర్తిశేషులు శివన్న మరి యు చెన్నమ్మ ల కుమారుడు రవి కుమార్ నిరుపేద వ్యవసాయ కూలి కుటుంబంలో జన్మించి అత్యంత పట్టుదల క్రమశిక్షణతో పేదరికం జ యించి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్సీ తోపాటు పీహెచ్డీ పట్టా అందు కున్నారు. 2013 నుండి పాలమూరు యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫె సర్ గా విధులు నిర్వహిస్తున్నారు .ఉస్మానియా యూనివర్సిటీ రసా యన శాస్త్ర విభాగంలో ఆచార్య డి ఎ పద్మావతి పర్యవేక్షణలో "సింతసిస్ అం డ్ డి ఎఫ్ టి స్టడీస్ అఫ్ బయోలాజికల్ యాక్టీవ్ బెంజాయేట్స్, బెంజా మిడ్స్, సల్ఫానేట్స్ అండ్ సల్ఫానో మైడ్ యుజింగ్ నోవెల్ లూ యిస్ బేస్ డిఎంఏపీ అడక్ట్స్" అనే అంశం పై విస్తృత పరిశోధన చేసినం దుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా లభించిం ది.రవి కుమార్ ఇప్పటివరకు రసాయన శాస్త్ర బోధనతో పాటు యూనివ ర్సిటీ ఒప్పంద అధ్యాపకుల సంఘ నాయకుడిగా మరియు పాలమూ రు యూనివర్సిటీ పిఆర్ఓగా సేవలందిస్తున్నారు. రవికుమార్ కు డాక్టరేట్ వచ్చిన సందర్భ oగా పియు ఉపకులపతి లక్ష్మీకాంత్ రాథోడ్ ,ఓ ఎస్ డి మధుసూదన్ రెడ్డి ,ప్రిన్సిపల్ చంద్ర కిరణ్,వైస్ ప్రిన్సిపల్ కృష్ణయ్య తదితరులు అభినందించారు.

# పదవ తరగతి పరీక్షలో వందశాతం సాధించేందుకు చర్యలు తీసుకోవాలి

**: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్**

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 10 :




జిల్లాలో పదవ తరగతి పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యాధికారులు , ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ విద్యాశాఖ అధికారు లకు ఆదేశించారు. శనివారం ఐ డి ఓ సి సమావేశం హాలు నందు పదవ తరగతి ప్రత్యేక తరగతుల నిర్వహణ , పర్యవేక్షణ, తదితర అంశాలపై డిఈఓలు, ఎంఈఓ లు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు నెలరోజులకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. తక్కువ ఉత్తీర్ణత ఉన్న పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని , స్పెషల్ అధికారులను నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రత్యేక తరగతులకు హాజరై 100% ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులకు గైర్హాజర వుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ఏమాత్రం హాజరు శాతం తగ్గకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మండలం, స్కూల్ వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని స్లిప్ టెస్టులు పెట్టారు , స్లిప్ టెస్టులు మొదలు పెట్టారా లేదా అని. హాజరు శాతం 50% కన్నా తక్కువగా ఉన్న విద్యార్థులు ఎంత మంది ఉన్నారూ వివరాలు ఇవ్వాలన్నారు, ఏ సబ్జెక్టులో విద్యార్థులు వెనుకబడి ఉన్నారో వివరాలు తెలుసుకొని వారిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రిజల్టు తక్కువ ఉన్న స్కూల్స్ పై ప్రత్యేక శ్రద పెట్టాలని, విద్యార్థులకు అర్థమైయ్యే విదంగా విద్యానందించాలని సూచించారు. ముఖ్యముగా గట్టు, కె టి దొడ్డి మండలాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని , ఉపాధ్యాయుల హాజ రు శాతం పూర్తి స్థాయిలో ఉండాలని , టీచర్లు ఉంటేనే విద్యార్థులు ఉత్తీర్ణత లక్ష్యం వైపు ఉంటుందన్నా రు. ఈ సంవత్సరం వందకు వంద శాతం ఫలితా లు జిల్లాకు రావాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశిం చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు, డి.ఈ.ఓ ఇంచార్జ్ ఇందిర, మండల విద్యాధికారులు , ప్రధానోపాధ్యాయులు , జిల్లా స్పెషల్ అధికారులు, పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఇ డి ఎస్సి కార్పోరేషన్ రమేష్ బాబు, డి పి ఓ శ్యాం సుందర్, నాగేంద్రం, ముసాయిదా బేగం, ఎస్తేర్‌రాణి, శ్రీనివాస్,ప్రతాప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్లు,అభివృద్ధి పనులకు 256కోట్లు మంజూరు

**మీడియా సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి10:
కొడంగల్ నియోజక వర్గంలో అభివృద్ధి పనులకు నిధుల వరద కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దూరు మండలంలో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని కడా ప్రత్యేక అధికారి గారికీ వినతి పత్రం ఇవ్వడంతో కోట్లుతో పాటు, మద్దూరు మండలంలోని పలు బీటీ రోడ్ లకు గాను పంచయత్ రాజ్ డిపార్ట్మెంట్ నుండి ప్రొసీడింగ్స్ 256 కోట్ల రూపాయల (శాంక్షన్ లెటర్) వచ్చినందున మద్దూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది,ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, పీ ఏ సి ఎస్ ఛైర్మెన్ మరియు మద్దూరు మండల అద్యక్షులు నర్సింహ, జిల్లా మైనారిటీ అద్యక్షులు రహీమ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగం బాబుఅయ్య, అల్లిపుర్ సర్పంచ్ రమేష్ రెడ్డి,సంజీవ్, విరేశ్,గణప చంద్రమోహన్,జనార్దన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు

# పల్లెకి పోదాం బిజెపిని పటిష్టం చేద్దాం

**బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ**

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి):



పల్లెకి పోదాం అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామానికి బిజెపి కార్యకర్త వెళ్లి బూత్ కమిటీని పటిష్టం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బిజెపి నారీ శక్తివందన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మహిళా సంఘాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి రుణాలు ఇవ్వడం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల గురించి ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేయాలన్నారు. మూడు నెలల్లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ బిజెపి అభ్యర్థి గెలుపు కోసం అన్ని గ్రామాల నుండి కార్యకర్తలు సన్నద్ధంగా ఉండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి. శ్రీశైలం,బిజెపి వనపర్తి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి రామన్ గౌడ్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సీతారాములు, విష్ణువర్ధన్,జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, చెన్నయ్య,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కల్పన, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి జ్యోతి, జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు, నాగర్ కర్నూల్ పార్లమెంటు కో కన్వీనర్ దాసరాజు ప్రవీణ్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము,పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న,వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు జిల్లా పదాధికారులు పాల్గొన్నారు.

# కోదండాపురం నూతన ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన వి,రజిత



అలంపూర్ డివిజన్ ( ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 10:
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ కోదండపురం నూతన ఎస్సైగా రజిత బాధ్యతలు చేపట్టడం జరిగింది, ఎస్సై మాట్లాడు తూ, శాంతి భద్రతల విషయంలో ఎక్కడ కూడా ఎవరికీ ఇబ్బందులు కలగకుండా అన్ని విధాలుగా చర్యలు చేపడతానని,సామాన్య వ్యక్తులను మొదలుకొని అందరికీ న్యాయం చేకూర్చే విధంగా ముందుకు కొనసాగుతానని మాట్లాడడం జరిగింది.

## విజేతలకు బహుమతులు ప్రధానం



**చిట్యాల( ప్రజా జ్యోతి)** స్థానిక జడ్పీహెచ్ఎస్ చిట్యాల ఉన్నత పాఠశాలలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వకృత్వం, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ కు చెందిన టి స్వరూప, ఓ చిరంజీవి, బి విష్ణువర్ధన్, వకృత్వ, కవిత.పోటీలలో విజేతలుగా నిలిచారు. జడ్పీహెచ్ఎస్ జడలు పేటకు చెందిన ఏ వైష్ణవి చిత్రలేఖనం పోటీలలో విజేతగా నిలిచారు వీరికి మండల విద్యాశాఖ అధికారి కోడిపాక రఘుపతి చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేసి అభినందించారు. రానున్న పోటీలలో జిల్లా స్థాయి వరకు రాణించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం శ్రీరామ్ రఘుపతి, ఉపాధ్యాయులు విజయలక్ష్మి,కల్పన, రహీం పాషా, రాజమౌళి, లక్ష్మి, స్వాతి, అనురాధ, సిరి, శంకర్, రామ నారాయణ, ఉస్మాన్ అలీ, సదయ్య, నీలిమ పాల్గొన్నారు

## ఆర్ఎంపి,పిఎంపి మండల నూతన కమిటీ ఎన్నిక



**టేకుమట్ల ఫిబ్రవరి 10 ప్రజాజ్యోతిన్యూస్:** తెలంగాణ ఆర్ఎంపీ, పిఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడుగా సుంకరిపల్లి భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా పెంట రంజిత్ కుమార్, ఉపాధ్యక్షుడుగా జక్కే రాజేందర్, గౌరవ అధ్యక్షుడుగా గొల్లపల్లి రాజయ్య, సహాయ కార్యదర్శిగా ఎండి మక్బుల్, ముఖ్య సలహాదారుగా నరేంద్ర చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి బాలరాజు, అధికార ప్రతినిదిగా చేపూరి రాజేందర్, ఉపాధ్యక్షులు చింతల కుమార్ యాదవ్, దొడ్ల అశోక్, మండల మాజీ అధ్యక్షులు సంతోష్ గౌడ్ మండల వైద్యమిత్రులు పాల్గొన్నారు.

## పెనుగోలు వాసులకు రగ్గులు, దోమ తెరల పంపిణీ



**వాజేడు, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా వాజేడు మండలంలోని పెనుగోలు గుట్టలపై ఉన్న పేద ఆదివాసి గిరిజనులకు పెనుగోలు కాలనీలో ఉంటున్న 52 కుటుంబాలకు ములుగు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రగ్గులు, దోమతెరలు, వంట సామాగ్రిని ములుగు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అల్లం అప్పయ్య శనివారం ఆదివాసులకు పంపిణీ చేశారు. అనంతరం అల్లం అప్పయ్య మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలు మారుమూల ప్రాంతాలకు విస్తరింప చేసి మరిన్ని సేవ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ రెడ్ క్రాస్ వారు అందించిన వస్తువులను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసీ నంబర్ సతీష్, తదితరులు ఉన్నారు.

## వైద్యశాలను తనిఖీ చేసిన డిఎం, హెచ్ఓ



**వాజేడు, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ములుగు జిల్లా వైద్యాధికారి డాక్టర్ అల్లం అప్పయ్య శనివారం తనిఖీ చేసి వైద్య సిబ్బంది హాజరు పట్టికను, రికార్డ్ లను పరిశీలించి వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లు మహేందర్, మధుకర్, జ్ఞానస, హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, వైద్య సిబ్బంది స్రవంతి, శిరీష, తదితరులు ఉన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకై అవగాహన

**వాజేడు, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా వైద్యాధికారి డాక్టర్ అల్లం అప్పయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పొరిక రవీందర్ ఆదేశాల మేరకు వాజేడు మండలంలోని జగన్నాధపురం గ్రామంలో కుష్టు వ్యాధిని నిర్మూలించాలని గ్రామస్తులకు శనివారం అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి రాగి మచ్చలు, స్పర్శ లేని మచ్చని గుర్తించి వారికి వైద్యం అందించేందుకు శనివారం ఈకార్యక్రమం నిర్వహించారు. అనంతరం డాక్టర్ మధుకర్ మాట్లాడుతూ వ్యాధి సోకిన వారిలో మానసిక సౌర్యత్వం నింపి చికిత్స పొందే విధంగా ప్రోత్సహించాలని, శరీరంలో రాగి రంగు మచ్చలను గుర్తిస్తే అశ్రద్ధ చేయకుండా వైద్యులని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ జయరాజ్, హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం రాజేశ్వరి, టీచర్ కవిత, ఆశా కార్యకర్తలు జ్యోతి, నాగమణి, నాగలక్ష్మి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపు(21) ఇన్ఛార్జి డీలర్..

# తొలగింపుపై అనుమానాలు

- ఎలాంటి కారణం లేకుండా మరొక డిలర్‌కు ఇంచార్జీగా ప్రకటించిన తహసిల్దార్
- కొత్తగా ఇంచార్జీ తీసుకున్న భారతమ్మపై అనేక కేసులు, అరోపనలు ఉన్నాయి
- అవినీతి ఆరోపణలు ఉన్న డిలర్ ను డిలర్ ప్రోత్సహించడం తగదు
- పింగళి రజిత శ్రీనివాస్.ఎంపిటిసి




**ఇనుగుర్తి, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :** మండలంలోని ఇనుగుర్తి పట్టణానికి చెందిన రేషన్ షాపు (21) ఇన్చార్జి డిలర్ బానోత్ రాజును తొలిగించి మరొక డిలర్ భారతమ్మ ను నియమించడంతో ఎంపిటిసి పింగళి రజిత శ్రీనివాస్ తహసిల్దార్ కు బహిరంగ లేఖ రాశారు.ఈ సందర్భంగా ఎంపిటిసి పింగళి రజిత శ్రీనివాస్ మాట్లాడుతూ రేషన్ షాపు నెంబర్ 21 డిలర్ మరణించినప్పటి నుండి మరొక డిలర్ బానోత్ రాజు ఇంచార్జీ గా విధులు నిర్వహిస్తున్నారు.కాని ఎలాంటి కారణం లేకుండా డిలర్ రాజును తొలిగించి మరొక డిలర్ భారతమ్మ కు ఇంచార్జీగా నియమించడంతో మండిపడ్డారు.అనేక అవినీతి ఆరోపణలు,ఎన్నో కేసులు సస్పెండ్ అయిన డిలర్ భారతమ్మను తహసిల్దార్ ప్రోత్సహిస్తూ ఇంచార్జీ గా బాధ్యతలు అప్పగించడం సమన్వయం కాదని,ఎలాంటి ఆరోపణలు లేని పాత డిలర్ బానోత్ రాజును ను తొలగించడానికి కారణాలు తెలిపి కొత్త డిలర్ ను నియమించాలని లేదా తిరిగి బానోత్ రాజుకు భాధ్యతలు అప్పగించాలని కోరారు.లేని ఎడల కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్



**గార్ల, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో విద్యా రంగానికి పెద్ద పీట వెయ్యాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఒక ప్రకటన విడుదల చేశారు.గత రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని తుంగలో తొక్కి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకి సపోర్ట్ చేసింది అని విమర్శించారు.అందుకే విద్యార్థి సంఘాలుగా నియంత పాలనకు చరమగీతం పాడాలని నిర్ణయించి గద్దె దింపాము అని అన్నారు.ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో విద్యారంగానికి పెద్దపీట వేసి ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడాలని అన్నారు.పెండింగులో ఉన్న కోట్ల రూపాయల ఫీసు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ ను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ గురుకుల పాఠశాలలో మరియు సోషల్ వెల్ఫేర్స్ కస్తూరిబా ఆశ్రమ పాఠశాలలో కాస్మోటిక్స్ వెంటనే విడుదల చేయాలని అన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తానని చెప్పి మాట తప్పిందని విమర్శించారు. కావున ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలపై శ్రద్ధ పెట్టి జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని అన్నారు.

## ఘనంగా పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గూడూరు ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో తెలంగాణ పిఆర్టియు 53వ దినోత్సవ వేడుకలు గూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో మండల వనరుల కేంద్రం లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు లక్ష్మయ్య ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ చీర బిక్షపతి హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడం కోసమే ఏర్పడిన ప్రత్యేకమైనటువంటి సంఘం పిఆర్టియు సంఘం అని కొనియాడారు ఉపాధ్యాయులు తమకు రావలసినటువంటి అన్ని విధాల ప్రయోజనాలను వారికి అందేలా చేసి వారి పక్షాన ప్రత్యేకమైనటువంటి విధివిధానాలతో నడుచుట కోసం ఓ ప్రత్యేక సంఘం అవసరమని గుర్తించి పి ఆర్ టి యు లు ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి చింత బాలయ్య అయోధ్య పురం గెజిటెడ్ హెడ్మాస్టర్ రవికుమార్ మచ్చర్ల గెజిటెడ్ హెడ్ మినిస్టర్, కస్తూర్బా గాంధీ ఎస్ ఓ సునీత ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ రాముడు అనిల్ కృష్ణమూర్తి సంపత్ గోపి అనిత సహదలి కంప్యూటర్ ఆపరేటర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గార్ల రైల్వే స్టేషన్‌లో మరికొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలుపుదల చేయాలి

- ప్రధాన సమస్యలపై రాజ్యసభ, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కేంద్ర రైల్వే మంత్రివర్యులు లేఖ,



**గార్ల, ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి):** మండల కేంద్రమైన గార్ల రైల్వే స్టేషన్‌లో నిత్యం రద్దీగా ఉండే అత్యధికంగా ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం గార్ల రైల్వే స్టేషన్ లో శాతవాహన లేదా ఇంటర్సిటీ నిలుపుదల చేయాలని, మరియు గార్ల రైల్వే స్టేషన్ ఒకటి రెండు ప్లాట్ఫారాలు అదనంగా పెంచాలని డిస్ ప్లే, బోర్డుల సౌకర్యం కలిగించాలని, గార్ల రైల్వే స్టేషన్ అప్ గ్రేట్ సౌకర్యం కల్పించాలని, తదితర సమస్యల విషయంలో ఎంపీ ఉద్దిరాజు రవిచంద్ర దృష్టికి తీసు కొని వెళ్లగా స్వయంగా రవిచంద్ర గార్ల విచ్చేసిన సందర్భంగా, రైల్వే స్టేషన్ పరిశీలన చేసి షెడ్డు నిర్మాణాలు గావించారు. రవిచంద్ర గార్ల ప్రయాణికుల కమిటీకి ప్రయాణికుల కమిటీ, హామీ మేరకు కేంద్ర రైల్వే మంత్రివర్యులు, అశ్విని వైష్ణవ్ గారికి కలిసి వినతిపత్రం సమర్పించ నైనది. ఎంపీ తో బాటు మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, జిల్లా రాజకీయ ప్రముఖులు పట్టాభిరెడ్డి, మరియు, రైల్వే బోర్డు నాయకులు గుర్రం రాము తదితరులు ఉన్నారు. గార్ల రైల్వే స్టేషన్ విషయంలో మహబూబాబాద్ పార్లమెంట్ లోక్ సభ సభ్యులు, ఎంపీ శ్రీమతి మాలోతు కవిత కూడా గార్ల రైల్వే స్టేషన్ అభివృద్ధి కొరకు పాటుపడాలని వినతిపత్రం సమర్పించనైనది. గార్ల రైల్వే స్టేషన్ అభివృద్ధి కొరకు పాటుపడుతున్న ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, మరియు శ్రీమతి మాలోతు కవితకు గార్ల ప్రయాణికుల కమిటీ, మరియు గార్ల మండల పుర ప్రముఖుల తరపున ధన్యవాదాలు తెలియపరిచినారు.

## తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూక్యా హరి నాయక్ ఎన్నిక



**గార్ల ఫిబ్రవరి10 (ప్రజాజ్యోతి) :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక జగన్నాదం భవనంలో గురువా రం జరిగిన తెలంగాణ గిరిజన సం ఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశం లో తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గార్ల మండలానికి చెందిన భూక్య హరి నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. గిరిజన సంఘంలో హరినాయక్ అనేక ఉద్యమాలు, పోరాటాలు చేస్తూ గిరిజనుల హక్కుల సాధన కోసం అనేక పోరాటాలు నిర్వ హించారు. గిరిజ నులకు 10 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించాలని, పోడు సాగు చేస్తున్న గిరిజ న రైతులందరికీ పోడు హక్కు పత్రాలు ఇవ్వాలని పోరా టాలు నిర్వహించి కీలక పాత్ర పోషించారు. గత ఏడు సం వత్సరాలుగా సంఘంలో పని చేస్తూ సంఘం ఇచ్చే ప్రతి పి లుపులో భాగస్వామ్యం అవుతూ తనవం తుగా అనేక పోరా టాలలో కృషి చేస్తు న్నారు. ఈ సందర్భం గా హరి నాయక్ మాట్లాడుతూ తెలంగా ణ రా ష్ట్రంలో అత్యధిక గిరిజనజనా భా ఉన్నటు వంటి మహబూ బాద్ జిల్లా కేంద్రంలో వెం టనే ఐటీడీఏను ఏర్పాటు చేసి గిరిజనుల కు, గిరిజన విద్యార్థులకు విద్య,వైద్యం ప రంగా అభి వృద్ధి జరిగే విధంగా కృషి చేయా లని లేని యెడల గిరిజన సంఘం తో పాటు మి గతా ప్రజాసంఘాలను మరి యు గిరిజ న ప్రజలను పెద్ద ఎత్తున సమీ కరించి దశలవారీగా ఆందోళన పోరాటా లు నిర్వ హిస్తామని హెచ్చరించారు. నాపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా బా ధ్యతలు ఇచ్చిన అటువంటి రాష్ట్ర నాయ కులు మరియు మహబూబాబాద్ గిరిజన ప్రజలకు అభినం దనలు తెలియజేశారు.



## పెనుగోలు వాసులకు రగ్గులు, దోమ తెరల పంపిణీ

**వాజేడు, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా వాజేడు మండలంలోని పెనుగోలు గుట్టలపై ఉన్న పేద ఆదివాసి గిరిజనులకు పెను గోలు కాలనీలో ఉంటున్న 52 కుటుంబాలకు ములుగు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రగ్గులు, దో మతెరలు, వంట సామాగ్రిని ములుగు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అల్లం అప్పయ్య శనివారం ఆదివాసులకు పంపిణీ చేశారు. అనంతరం అల్లం అప్పయ్య మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలు మారుమూల ప్రాంతాలకు విస్తరింప చేసి మరిన్ని సేవ కార్య క్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ రెడ్ క్రాస్ వారు అందించిన వస్తువులను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసీ నంబర్ సతీష్, తదితరులు ఉన్నారు.

## చేనేత కార్మికులను ఆదుకోవాలి



**శాయంపేట ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి:** మండల చేనేత సహకార సంఘానికి రావాల్సిన పెండింగ్ బకాయిలు, మరియు సంఘంలో నిల్వ ఉన్న చేనేత వస్త్రాలు కొనుగోలు చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని చేనేత కార్మికులు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గారి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి హైదరాబాదులోని మినిస్టర్స్ క్వాటర్స్ లో కలిసి వినతి పత్రం అందించామన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించి చేనేత సహకార సంఘం కార్మికుల సంఘానికి రావాల్సిన పెండింగ్ బకాయిలు ఇప్పిస్తామన్నారు. నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను ప్రభుత్వం తరుపున కొనుగోలు చేసి కార్మికులకు ఉపాధి కల్పించి వారిని ఆదుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చిందం రవి సహకార సంఘం పిఐసి చైర్మన్ మామిడి శంకర్ లింగం పాలకవర్గ సభ్యులు బూర లక్ష్మీనారాయణ బాసాని సాంబయ్య దిడ్డి ప్రభాకర్‌సంఘం మేనేజర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## నైపుణ్యాలను మెరుగుపరుచుకుని ఉన్నత స్థానాలకు ఎదగండి

- కళాశాల ప్రిన్సిపల్ హరికృష్ణ

**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, ఫిబ్రవరి 10 :** నైపుణ్యాలను మెరుగుపరుచుకొని విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపల్ హరికృష్ణ అన్నారు. భూ పాలపల్లి సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో కరస్పాండెంట్ గుర్రపు రవీందర్ ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా ట్రైనర్ ఓం ప్రకాష్ మహేంద్ర ప్రైడ్ టాస్క్ క్లాసెస్ నిర్వహించడం జరిగింది. శనివారం జరిగిన చివర రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ హరికృష్ణ హాజరై మాట్లాడుతూ.. గత ఆరు రోజులుగా నేర్చుకున్న గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ స్కిల్స్, మోటివేషన్ స్పీచ్ లను సద్వినియోగం చేసుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందాలని అన్నారు. త్వరలో కంపెనీ డ్రైవ్ నిర్వహించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీ



**వాజేడు, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా వాజేడు మండలంలోగల పేరూరు, వాజేడు మండల కేంద్రంలోని మీసేవ కేంద్రాలను జిల్లా ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ (ఈడీఎం) దేవేందర్, డీఎం విజయ్ లు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మీసేవ కేంద్రాలలో ధరల పట్టికలు పరిశీలించడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండి మీసేవ సర్వీస్ సేవాలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. వాజేడు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న ఆధార్ సేవలు నిలిచిపోయిన నేపథ్యంలో మరల ఆధార్ సేవలు నిర్వహించేందుకు రీవెరిఫికేషన్ చేశారు. త్వరలో ఆధార్ సేవలు సైతం అందుబాటులోకి రానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిటీ రాహుల్ చంద్ర వర్మ, ఆర్ఐ కీసరి రాజు, రెవిన్యూ సిబ్బంది నాగరాజు, మీసేవ ఆధార్ నిర్వాహకులు గంట సర్వేశ్వర రావు, పొడెం సంతోష్, కుర్సం ప్రసాద్, అయ్యోరు కవిత, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులు వివరాలు ఇవ్వాలి

**వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీల పథకంలో భాగంగా గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందేందుకు విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి వివరాలు ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. శనివారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వెంకటాపూర్ వినియోగదారుల గృహజ్యోతి వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు,ఆధార్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తు రిసిప్టును చూపించి మీ సర్వీస్ నెంబర్ కు ఫోన్ నంబర్ ను అనుసంధానం చేపించి లబ్ధి పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ వెంకటాపూర్ ఏఈ సురేష్,ఈఆర్ఓ ఆఫీస్ ఏఏఓ శీనయ్య,సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ (ఎస్ఎల్ఐ) గుర్రం ఉదయభాస్కర్, జెఎల్ఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**శాయంపేట ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి :** మండలంలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన ఎండి సల్మాన్ ఇటీవల కటాక్షపూర్ వద్ద రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. శనివారం తన తోటి చదువుకున్న మిత్రులు మృతుని కుటుంబానికి అండగా నిలిచి ఒక క్వింటాల్ బియ్యం 10 వేల నగదు అందజేశారు. తమ మిత్రుని కుటుంబానికి అందుబాటులో ఉండి అండగా ఉంటామని మిత్రుని కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 32 మంది మిత్రులు పాల్గొన్నారు.

## ఎన్నికల శిక్షణ సమర్థవంతంగా ఇవ్వాలి

**నియోజక వర్గాల్లో పటిష్ఠ శిక్షణ అందించాలి.**

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**

సూర్యాపేట కలెక్టరేట్ ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సిబ్బందికి సమర్థవంతంగా శిక్షణను అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డి ఎల్ ఎం టి,ఏ ఎల్ ఎం టి ల శిక్షణ శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావ్వివకుండా సమర్థవంతంగా శిక్షణ అందించాలని అలాగే మాక్ పోల్ శిక్షణ ను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు.జిల్లాలోని నియోజక వర్గాల్లో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు పూర్తి స్థాయిలో శిక్షణను అందించాలని అన్నారు.ఎన్నికల్లో లోటుపాట్లు లేకుండా నిర్వహణ సిబ్బంది శిక్షణ పైనే ఆధారపడి ఉ ఒదన్నారు.గత అసెంబ్లీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్ర అవార్డు పొందడం జరిగిందని,ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్స్ జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.అదేవిదంగా అసెంబ్లీ ఎన్నికలు సూర్యాపేట జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించటానికి సహకరించిన ఎస్ ఎల్ ఎన్ టి,డి ఎల్ ఎం టి,ఏ ఎల్ ఎం టి,ఎన్నికల సిబ్బందికి జిల్లా కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఎల్ ఎం టి.రమేష్,వెంకటేశ్వర్లు,శ్రీనివాస్,డి ఎల్ ఎం టి,ఏ ఎల్ ఎం టి,ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి డ్రగ్స్ కు అలవాటు పడి యువత జీవితాన్ని నాశనం చేసుకోవద్దు:

**ఏఎస్ఐ జగన్.**

నడిగూడెం, ఫిబ్రవరి 10 ,ప్రజా జ్యోతి: డ్రగ్స్, గంజాయి మత్తుకు సంబంధించినటువంటి మాదిక ద్రవ్యాలకు అలవాటు పడి యువకులు జీవితాలను నాశనం చేసుకోవద్దని ఏఎస్ఐ జగన్ అన్నారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశానుసారం ప్రతి గ్రామాలలో గంజాయి డ్రగ్స్ మద్యం వంటి మాదకద్రవ్యాల పైన తల్లిదండ్రులకు యువకులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు శనివారం మండల పరిధిలోని బృందావనపురం వేణుగోపాలపురం కేశవాపురం



గ్రామాలలో అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ ఒక్కసారి డ్రగ్స్ కు,గంజాయి కి అలవాటు పడ్డవారు ఎంతటి ఆకృత్యాలకైనా నేరాలు చేయడానికి వెనకాడరని ఆ మహమ్మారి ఎంతో మంది యువకుల జీవితాలను కుటుంబాలను నాశనం చేస్తుందన్నారు తల్లిదండ్రులకు కడుపు కోత మిగులుస్తుందని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా యువకులు మంచి మార్గాన్ని ఎంచుకొని ఉన్నత చదువులు చదివి సమాజానికి గ్రామానికి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవ చేయాలని ఆయన పిలుపునిచ్చారు పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రుల పైన కుటుంబం సభ్యుల పైన ఉందన్నారు. పిల్లల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే పెను ప్రమాదం సంభవిస్తుందని తెలిపారు.గంజాయి డ్రెస్ మాదకద్రవ్యాలు అమ్మినా,కొన్నా చట్టరీత్యా చర్యలు ఎదుర్కొని జైలు శిక్ష అనుభవించాల్సిన పరిస్థితి ఉ ంటుందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమ బడ్జెట్ పట్ల హర్షం:

నడిగూడెం ,ఫిబ్రవరి 10 ,ప్రజా జ్యోతి: తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రజా సంక్షేమ బడ్జెట్ అని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారెంటీలను అమలు చేసే విధంగా బడ్జెట్ కేటాయింపులు చేయటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.6 గ్యారెంటీల అమలుతో పాటు అనేక సంక్షేమ రంగాలకు పెద్ద మొత్తంలో బడ్జెట్ కేటాయింపులు చేసిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ సారధ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కోదాడ నియోజకవర్గంను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల నాయకత్వంలో



పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు వివిధ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఫిబ్రవరి 17న గ్రామ సభలు చేపట్టాలి.

**విశ్వకర్మ పథకం పై ప్రజల్లో అవగాహన కల్పించాలి.**

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**

సూర్యాపేట కలెక్టరేట్ ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి) :సూర్యాపేట జిల్లాలో విశ్వ కర్మ పథకం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ జిల్లా అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో విశ్వ కర్మ పథకం పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామీణ ప్రాంతంలో ఈ పథకాన్ని ఎక్కువగా తీసుకెళ్లాలని ఆదిశగా ఫిబ్రవరి 17 న గ్రామ సభలు ఏర్పాటు చేసి పథకం అవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించాలని కమిటీ సభ్యులు,అధికారులను ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వం విశ్వ కర్మ పథకం గత 17 సెప్టెంబర్ 2023న ప్రారంభించారని పేర్కొన్నారు.ముఖ్యంగా ఏ కులస్తులైన చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారు అర్హులని,ఇంట్లో ఉద్యోగం ఉన్నవారు అర్హులుకారని అలాగే ఒకే ఇంట్లో ఇద్దరికి పథకం వర్తించదని సూచించారు.లబ్ధిదారులకు శిక్షణ తదుపరి చేస్తున్న వృత్తికి సబందించి నైపుణ్యతను పెంచే శిక్షణ తో పాటు ఉచితంగా పనిముట్లు అందించడం జరుగుతుందని తెలిపారు.తదుపరి లబ్ధిదారులకు బ్యాంకు ల నుండి రికవరీ పద్ధతిలో రుణాలు అందించనున్నట్లు పేర్కొన్నారు.జిల్లాలో బ్యాంక్ అధికారులు రుణాలు అందించేందుకు ముందుకు రావాలని అన్నారు.విశ్వ కర్మ పథకంలో కేంద్ర ప్రభుత్వం



18 రకాల అంశాలకు సంబంధించిన పనులు అనగా వడ్రంగులు,పడవల తయారీ దారులు,ఆయుధ/కవచ తయారీదారులు,కమ్మరులు,సుత్తి,ఇంకా పరికరాల తయారీదారులు,తాళాల తయారీ దారులు,బంగారం పనిచేసే వారు,కుమ్మరులు,శిల్పులు,చర్మకారులు/పదరక్ష ల తయారీ దారులు,తపి పని దారులు,గంపచాపలు/చీపురులు తయారు చేసేవారు,కొబ్బరి నారతో తయారు అయ్యే వస్తువులను చేసే వారు,క్షురకులు,పూల మాలలు అల్లే వారు,రజకులు,దర్జీలు,చేపల వలలు తయారు చేసే వారు అర్హులని అన్నారు.గ్రామీణ,పట్టణ పేద చేతి వృత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఇప్పటివరకు జిల్లాలో ఇప్పటివరకు 3916 దరఖాస్తులు అందాయని,దరఖాస్తు చేయదలచిన వారు సి.ఎస్.సి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ పథకం అవగాహన కొరకు నియమించిన అధికారులు,కమిటీ సభ్యులు గ్రామ సభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో సి.ఈ ఓ సురేష్,జి.ఎం పరిశ్రమలు తిరుపతయ్య,డి.పి.ఓ యాదయ్య,ఎల్.డి.ఎం బాపూజీ,కమిటీ సభ్యులు బోబ్బా బాగ్యా రెడ్డి,సలిగేంటి వీరెందర్,అక్కిరాజు యస్వంత్,ఏ.ఎం. శ్రీచరణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాడు పీవీ నాటిన మొక్క సర్వేల్ గురుకులం

**నేడు శాకోప శాఖలుగా విస్తరణ**

**నేటి టిఎస్పిఎస్సి చైర్మన్ మహేందర్ రెడ్డి సహా...**

**అనేకమంది గొప్ప వ్యక్తులను అందించిన సర్వేల్ గురుకులం**

**పీవీ కి "భారతరత్న" ఇవ్వడం పట్ల హర్షం**

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి) : నేటి "భారతరత్న" దిగవంగత ప్రధాని పీవీ






నరసింహారావు ఆర్థిక అభివృద్ధిలో చేసిన కృషి వల్లనే నేడు అభివృద్ధి చెందిన దేశాల సరసన భారతదేశం నిలబడిందని చెప్పవచ్చు. నాడు ప్రధానిగా చేపట్టిన సంస్కరణలతో నేడు దేశం అభివృద్ధి రంగంలో పరుగులు పెడుతున్నదని చెప్పవచ్చు. తెలుగు తేజం, బహు భాషా కోవిదుడు పీవీ నరసింహారావు దేశానికి చేసిన సేవలను గుర్తించి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారతరత్న బిరుదును ప్రకటించడం పట్ల ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో నాడు విద్యామంత్రిగా ప్రతిపాదన పెట్టి, ముఖ్యమంత్రిగా ప్రారంభించిన గురుకుల పాఠశాల నేడు అనేక గురుకుల పాఠశాలల స్థాపనకు కారణమైందని చెప్పవచ్చు. ఎంతో ముందు చూపుతో ఐదు దశాబ్దాల క్రితమే 23 నవంబర్ 1971న గురుకుల వ్యవస్థకు నాంది పలికిన పీవీ నరసింహారావు పట్ల తెలుగు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. సర్వేలు గ్రామానికి చెందిన సర్వోదయ నాయకుడు మద్యనారాయణరెడ్డి తనకున్న 45 ఎకరాల భూమిని దానం చేసి, అందులో తరగతి గదులు, ఉపాధ్యాయుల నివాసాలను నిర్మాణం చేసి ప్రభుత్వానికి అప్పగించాడు. దీనితో పీవీ నరసింహారావు ముఖ్యమంత్రిగా ప్రభుత్వ రంగంలో నాటిన చిన్న మొక్కనే సర్వేలు గురుకుల పాఠశాల కావడం ఇక్కడి ప్రజల అదృష్టంగా చెప్పవచ్చు. ఈ పాఠశాల స్థాపన జరిగిన నాటి నుంచి సర్వేలు గ్రామం పేరు ప్రఖ్యాతులు రాష్ట్రవ్యాప్తంగా వ్యాపించాయి. ఈ గురుకుల పాఠశాల అందించిన ఉత్తమ ఫలితాలతో తెలుగు రాష్ట్రాల లోనే కాకుండా నేడు దేశవ్యాప్తంగా లక్షలాది ప్రభుత్వ గురుకుల పాఠశాలలు ఏర్పాటు అయ్యాయి. ఈ పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు నేడు ఐఏఎస్, ఐపీఎస్ ,ఐఎఫ్ఎస్ లతో పాటు డాక్టర్లుగా, ఇంజనీర్లుగా అనేక రంగాలలో స్థిరపడి దేశ విదేశాలలోనూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. నేటి టిఎస్పిఎస్సి చైర్మన్గా ఎంపికైన మాజీ డిజిపి మహేందర్ రెడ్డి సహా ఐపీఎస్ నాగిరెడ్డి, ఐఏఎస్ సురేంద్రబాబు, బుర్ర వెంకటేశం లాంటి ఎందరో అధికారులు, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఈ పాఠశాల విద్యార్థులే కావడం విశేషం.

**పివి, మద్దిల విగ్రహాల ఏర్పాటు**

సర్వేలు గురుకుల పాఠశాలను ప్రారంభించినందుకు సర్వే సోల్జర్స్ ఏర్పాటు చేసిన దిగవంగత ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహాన్ని 2019లో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించింది. పాఠశాల ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 1997లో ఉమ్మడి రాష్ట్ర హెూం మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి చేతుల మీదుగా స్థలదాత మద్ది నారాయణరెడ్డి విగ్రహాన్ని ప్రారంభించారు.

**గురుకుల కళాశాల ఏర్పాటు**

సర్వేలు గురుకుల పాఠశాల తో పాటు రాష్ట్రంలోని గురుకులాలు అందిస్తున్న ఉత్తమ ఫలితాలను చూసిన ప్రభుత్వాలతో సర్వేల్లో గురుకుల కళాశాలలో స్థాపించింది. దానికి కూడా పాఠశాల స్థలం నుండి 18 ఎకరాలు కేటాయించారు.

**18 కోట్లతో నూతన భవనాలు నిర్మాణం**

సర్వేల్ గురుకుల పాఠశాలలో పూర్తిస్థాయి భవనాల నిర్మాణం కోసం గత ప్రభుత్వాలు 18 కోటానికి కేటాయించాయి. ఈ నిధులతో పాఠశాలలో కావలసిన తరగతి గదులు, డార్మెటరీలు, ఉపాధ్యాయుల క్వార్టర్లు, వంటశాలు నిర్మించారు. వీటిని ప్రారంభిస్తే పాఠశాలకు పూర్తి సౌకర్యాలు కలుగుతాయి. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పాఠశాల భవనాలను ప్రారంభించి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉన్నది.

**606 మంది విద్యార్థులు..**

ప్రస్తుతం గురుకుల పాఠశాలలో 606 మంది విద్యార్థులు 15 తరగతులలో చదువుకుంటున్నారు. ప్రస్తుతం విద్యార్థులంతా పూర్తిస్థాయి ఇంగ్లీష్ మీడియం గానే ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పులిపాటి వెంకటేశం తెలిపారు. పాఠశాల భవనాలను ప్రారంభించాల్సి ఉందన్నారు. ఉ పాధ్యాయుల నియామకాలు కూడా త్వరలోనే పూర్తి చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు పూర్తి అవుతాయన్నారు. గురుకుల పాఠశాల వ్యవస్థకే నాంది పలికిన దిగవంగత పీవీ నరసింహారావుకు భారతరత్న బిరుదులు ఇవ్వడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు, ఈ ప్రాంత ప్రజలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా వ్యతిరేక బడ్జెట్.

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు.**

సూర్యాపేట టౌన్ ఫిబ్రవరి 02(ప్రజాజ్యోతి): అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల వ్యతిరేక బడ్జెట్ అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు పేర్కొన్నారు.గ్రామీణ పేదలవిద్య,వైద్యానికి,వారి సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు.పేదల సొంత ఇంటి కలయిన ఇంటి నిర్మాణానికి కేటాయింపులు సరిగా లేవు అన్నారు.పేదరికనిర్మూలన రాష్ట్ర ప్రభుత్వం తీసుకోబోయే చర్యలుగురించి స్పష్టంగా పేర్కొనలేదన్నారు.బడ్జెట్ కేటాయింపులు కొన్ని వర్గాలకు మాత్రమే అధిక ప్రాధాన్యత ఇచ్చారు తప్ప అన్ని వర్గాలను పూర్తిస్థాయిలో విస్మరించే విధంగా బడ్జెట్ రూపొందించారనివిమర్శించారు.ఇది ముమ్మాటికి ప్రజా వ్యతిరేక బడ్జెట్ అన్నారు.



## ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో సి ఎం చిత్రపటానికి పాలాభిషేకం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 10, ( ప్రజా జ్యోతి ): గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంతి రోజు ఆపిషియల్ డే(సెలవు దినం) గా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ధనావత్ సిద్దు నాయక్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట సి ఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు లంబాడిల ఓట్లను దండుకున్నాయి తప్ప.వారి జీవితాలు వెలుగులో నింప లేదని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీల మనోభావాలను గుర్తించడం శుభ సూచికం అన్నారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హైద్రాబాద్ మహా నగరంలో సేవాలాల్ విగ్రహం ఏర్పాటు చేస్తామనడం అభినందనీయమన్నారు.గోర్ బోలి బాషను 8 వ షెడ్యూల్లో చేర్పించడానికి కేంద్రానికి సహకరిస్తామనడం,రెవెన్యూ తాండలకు ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించి లంబాడి బిడ్డలను ఆదుకుంటామని కూడా రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వర్గం ఆమోదం తెలుపడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. మిర్యాలగూడలో సేవాలాల్ జయంతి ని ప్రజా నాయకుడు, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వేల సంఖ్యలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో నాగు,మాన్య , సీతారాం,చక్రి ,బాలు,కిషన్,సైదా, అశోక్ ,కోటేష్,బాలు,కృష్ణ ,హుప్య, భాస్కర్,అంజి,సంతోష్,రమేష్ , శివ,చందు,రాము,మహేష్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో ఆకట్టుకున్న వెజిటేబుల్

**దినోత్సవ వేడుకలు.**

నడిగూడెం, ఫిబ్రవరి 10 ,ప్రజా జ్యోతి: నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో శనివారం నిర్వహించిన వెజిటబుల్ దినోత్సవ వేడుకలు ఆకట్టుకున్నాయి. అన్ని రకాల కూరగాయలు ఆకుకూరలతో విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ఉపయోగాలు కలిగే లాభాలు ఏఏ కూరగాయలలో ఎలాంటి విటమిన్లు,



ప్రోటీన్లు, పోషకాలు ఉంటాయో విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులచే కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేసి కూరగాయలు కొనుగోలు అమ్మకాలపై విద్యార్థులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బుస్సా సులోచన మాట్లాడుతూ మంచి పోషక విలువలు ఉన్న కూరగాయలతో ఆరోగ్యవంతంగా జీవించవచ్చని అన్నారు. శాఖాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు అన్నారు. ఆకుకూరలు కూరగాయలపై విద్యార్థులకు సంపూర్ణ అవగాహన ఏర్పరిచేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. కూరగాయలు, చార్టులతో నిర్వహించిన ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమ్య ,రజియా ,లక్ష్మి ,వైదేహి ,హనీఫా, మల్లికా, ఉష ,మల్లిక, వీరయ్య ,సైదులు, హర్ష, పాల్గొన్నారు . ఆంగ్ల అక్షరాలతో వెజిటబుల్ డే అని కూరగాయలతో పేర్చిన తీరు ఆకట్టుకుంది.

## జంకుతండాలో పిచ్చికుక్కల స్వైర విహారం...పలువురిపై దాడి, గాయాలు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 10, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మండలంలోని జంకు తండాలో పిచ్చికిక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. పెద్దలు,పిల్లలపై దాడులకు పాల్పడుతున్నాయి.



తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో పాలు అవుతున్నారు.దీంతో గ్రామ ప్రజలు భయానందోళనకు గురౌతున్నారు.మూడు రోజుల క్రితం దనావత్ సైదా కుమారుడు సాగర్ పై దాడి చేసి కరవగా,శనివారం మెరవత్ నెహ్రూ భార్య కుమారిని ఇంట్లో పనులు చేసుకుంటుండగా కుక్కలు ఆకస్మాత్తుగా వచ్చి కరవడం తో గాయాలపాలైంది.దీంతో తండాలో ఏ వైపునుండి కుక్కలు దాడి చేస్తాయో నని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.అదికారులు స్పందించి, నివారణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రోడ్డు వెడల్పు పై ఇళ్ల యాజమానులకు అవగాహన కల్పించండి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 10, ( ప్రజా జ్యోతి ): జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో చేపట్టిన రోడ్డు వెడల్పు నిర్మాణం పనులపై ఇళ్ల యజమానులకు అవగాహన కల్పించాలని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అధికారులను కోరారు. శనివారం సాగర్ రోడ్ లో కోదాడ- జడ్చర్ల హైవే నిర్మాణంలో భాగంగా జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు దుకాణ,ఇళ్ల యజమానులు తమ ఇల్లు,



దుకాణ సముదాయాలు ఎన్ని అడుగులు కోల్పోతామో అనే భయాందోళనలను చైర్మన్ ముందు వెలిబుచ్చారు. స్పందించిన ఆయన ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా, నిబంధన మేరకు రోడ్ ఎన్ని అడుగులు వెడల్పు చేస్తున్నారు అనే విషయం మిర్యాలగూడ పట్టణ ప్రజలకు తెలియచేయవలసిందిగా కోరారు. రోడ్డు వెడల్పు జరగడం వలన పట్టణ ప్రజలకు,షాపుల యజమాను లకు కూడా సౌకర్యవంతంగా ఉ ంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పూర్ణచందర్ రావు,కౌన్సిలర్స్ గోవింద్ రెడ్డి, అమృతం సత్యం,డి ఇ సాయిలక్ష్మీ,ఏ. ఇ ఆసిమబాబా పాల్గొన్నారు.

## రాజుల గ్రామంలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరం

**బిచ్కుంద ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని రాజుల గ్రామంలో జాతీయ సేవా పథకం కార్యక్రమాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల బిచ్కుంద ఆధ్వర్యంలో రాజుల గ్రామంలో గ్రామ పంచాయితీ ఆవరణంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో మూడో రోజు కార్యక్రమంలో భాగంగా బారెడు పోచమ్మ చుట్టూ ప్రాంత పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగింది. అదేవిధంగా గ్రామంలోని అన్న బాహు సాటే విగ్రహం చుట్టూ ప్రాంతం శుభ్రం చేయడం జరిగింది. బారెడు పోచమ్మ వద్ద మొక్కలకు పాదులు చేసి పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. రాజుల గ్రామంలోని ప్రధాన గ్రామ దారిని ఊడ్చి చెత్తను తొలగించడం జరిగింది .ఈ రోజు కార్యక్రమంలో భాగంగా దేవాలయం శుభ్రం చేయడం జరిగింది అని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సంజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి ప్రోగ్రాం ఆఫీసర్ సంజీవ్ కుమార్ కళాశాల అధ్యాపకులు అశోక్ మరియు వాలంటరీలు పాల్గొనడం జరిగింది.

## ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**పిట్లం ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా పిట్లం మండల పోలీస్ స్టేషన్ ఎస్సైగా ఒక సంవత్సరం పాటు సేవలందించి విజయ్ కొండ కు రామారెడ్డి పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ శాంతిభద్రతలను శాంతి యుతంగా ఉండేందుకు కీలక పాత్ర పోషించి ప్రజలలో మంచి పేరు సంపాదించాడని రానున్న కాలంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు బొడ్ల రాజు, డాకుర్ వెంకట్ రెడ్డి, మమ్మద్ ,అధ్వాన్ , తదితరులు పాల్గొనడం.

## 13వ వార్డు కౌన్సిలర్ వైఖరి నిరసనగా దీక్ష




**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 10.** 13వ వార్డు కౌన్సిలర్ జాజావు శంకర్ రావు మొండి వైఖరిని నిరసిస్తూ టేక్రియల్ గ్రామంలో గత ఏడు రోజులుగా గ్రామస్తులు శాంతియుత నిరసన దీక్ష. బీడీ కార్మికుల ప్లాట్ల కొరకు కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు కౌన్సిలర్ జాజవు శంకర్ రావు తన మొండి వైఖరిని నిరసిస్తూ శాంతియుత నిరసన దీక్ష గత ఏడు రోజులుగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా టేక్రియల్ గ్రామానికి చెందిన, మేడుదుల రాజు, కుంటి పెద్ద బాలరాజు, పెద్ద పోతన్న గారి స్వామి, ఖ్యాతం రమేష్, గడ్డమీది సత్యనారాయణ, సుంకరి చిన్న బాలయ్య, కొత్తపల్లి స్వామి, జమాల్పూర్ లక్ష్మణ్ మాట్లాడారు మా గ్రామానికి చెందిన వార్డు కౌన్సిలర్ శంకర్ రావు బీడీ కార్మికుల ప్లాట్లు నిరుపేద ప్రజలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత ఏడు రోజులుగా నిరసన దీక్ష చేయడం జరుగుతుందని తెలిపారు. శాంతియుత నిరసన దీక్ష చేస్తుంటే చూసుకుంటూ వెళ్తున్నాడు కానీ ఇక్కడికి వచ్చి ఏ విషయం చెప్పడం లేదని. గ్రామానికి సంబంధించిన 24 ప్లాట్లు దళితులకు ఇచ్చిన సరే లేదా నిరుపేద ప్రజలకు ఇచ్చిన సరే గ్రామ సమక్షంలో నిర్ణయించి చర్చించి ఇవ్వాలని కోరడం జరుగుతుందని అన్నారు. దీని పైన ఏదో రాజకీయం చేయదలచుకోలేమని మీరే వచ్చి స్వయంగా నిరసన దీక్ష కాడికి వచ్చిన సరే ఏదంటే ఇంకా వేరే దగ్గరకి వచ్చిన మాట్లాడానికి మేము సిద్ధంగా ఉన్నామని నిరుపేద ప్రజల యొక్క ప్లాట్లు వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి శంకర్ నరేష్ మద్దికుంట బాలరాజు, కుంటినరీ గణేష్, మద్దికుంట చిన్న బాల్ రాజు, గడ్డం అంజన్న, సిద్ధ రాములు, పాల్గొన్నారు.

## అంగన్వాడి భవనానికి మోక్షం కల్పించండి సారు



**సదాశివనగర్, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సదాశినగర్ మండలంలోని దగ్గి గ్రామ ప్రభు స్వామి ఆలయ దర్శనానికి వచ్చిన సందర్భంగా ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు మద్దెల బాగయ్య కలిసి సదాశివనగర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గల అంగన్వాడి భవనానానికి మోక్షం కల్పించండి సారు అంఅని కోరినట్లు తెలిపారు. గత ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల క్రితం నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేయలేకపోవడంతో కుక్కలు,పందులు, పాములకు నిలయంగా మారి శిథిలావస్థ కు గురవుతుందన్నారు. అంగన్వాడి భవన నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని ఎస్సీ కాలనీలో గల అంగన్వాడీలో పిల్లలకు చదువుకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు. అదేవిధంగా ఎస్సీ కాలనీలో గత నలభై సంవత్సరాల క్రితం నిర్మించినటువంటి కుల సంఘ భవనము గోడలు పగుళ్లు ఏర్పడి పెచ్చులోడిపోయి శిథిలావస్థకు చేరిందన్నారు. గత పాలకులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని కుల సంఘం భవనం పట్ల దయ తలచి నిర్మాణానికి కావాల్సిన ఏర్పాటు చేయగలరని విజ్ఞప్తి చేశారు. సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గ బాలరాజ్, జంగం ప్రభు స్వామి, కోరి బాలరాజ్ , కొరి అనిల్, కొరి శీను, కోరి నరేష్, జగ్గ రాజేంద్ర, ఆస క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం



**రుద్రూర్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :** మాజీ స్పీకర్ బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం రుద్రూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాన్సువాడలోని ఆయన నివాసంలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి నారోజి గంగారాం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, మాజీ విండో చైర్మన్ పత్తి రాము, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తోట సంగయ్య, పార్టీ సీనియర్ నాయకులు అక్కపల్లి నాగేందర్, బీఆర్ ఎస్ నాయకులు దయాల లక్ష్మణ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో మురికి కాలువలు పరిశుభ్రత



**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 10 :** పారిశుద్ధ వారోత్సవాలలో భాగంగా గ్రామాలలో మురికి కాలువ పరిశుభ్రతను శనివారం ఆయా గ్రామాలలో చేపట్టారు. మండలంలోని బోర్గం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సుమన్ నేతృత్వంలో గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఉన్నటువంటి మురికి కాలువలను ప్రత్యేక కూలీలను ఏర్పాటు చేసి శుభ్రం చేపట్టారు. కూనేపల్లి గ్రామాలలో ప్రత్యేక అధికారి సూపర్డెంట్ శ్రీనివాస్ నేతృత్వంలో గ్రామంలోని పాఠశాల పరిశుభ్రత మరియు మురికి కాలువలను శుభ్రం కూలీల చేత చేయించారు. పరిశుద్ధ వారోత్సవాలలో భాగంగా గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకై ప్రత్యేక అధికారుల పాలనలో కార్యక్రమాలు చేపడం జరుగుతుందన్నారు.

### స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం

## ఏర్పరిచిన ఎంపీపీ లోయపల్లి నర్సింగ్‌రావు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి పాల్వంచ ఫిబ్రవరి 10.** మండలం, యేల్పుగొండ వెలమ కళ్యాణ మండపంలో మాచారెడ్డి ఎంపీపీ డా.. లోయపల్లి నర్సింగ్ రావు అధ్యక్షతన నిరుద్యోగ యువతీ, యువకులకు హైదరాబాద్ కు చెందిన యశోద ఫౌండేషన్ డైరెక్టర్, సోషల్ వెల్ఫేర్ ఎక్క రాజేందర్ ఆధ్వర్యంలో ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు.. 1. యశోద ఫౌండేషన్ కంపెనీ రాజేందర్, వారి బృందం. 2. స్వర్ణ భారతి కంపెనీ గోపీచంద్, వారి బృందం. 3. జిఎంఆర్ కంపెనీ శ్రీను, వారి బృందం. 4. టాటా స్ట్రైవ్ కంపెనీ జగదీష్, వారి బృందం, 5. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఎసి) 6. మిట్ట ఫౌండేషన్ కంపెనీ శివుడు, వారి బృందాలతో ఈ కార్యక్రమాన్ని ఏర్పరిచారు. ఇట్టి డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా మాచారెడ్డి, పాల్వంచ మండలాలకు సంబంధించిన 300 మంది నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కు 185 మంది నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఉచిత వసతి, భోజనము కల్పిస్తూ ఉచిత శిక్షణ ఇస్తూ 100% ఉద్యోగం కల్పిస్తామని చెప్తూ అట్లాగే ఈ సౌకర్యాన్ని వినియోగించుకోని వారు ఎవరైతే ఉన్నారో వారికి మండల ఆఫీసులో అప్లికేషన్ ఫామ్ తో ఆధార్, డేటాఫ్ బర్త్ ఫారం లు ఇచ్చినట్లయితే వారిని కూడా పై కంపెనీలను సంప్రదించి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఉచితంగా శిక్షణ ఇప్పించి వారికి కూడా ఉద్యోగం వచ్చేలా కంపెనీల యాజమాన్యం భరోసా కల్పిస్తామని తెలియజేశారు... హైదరాబాద్ నుంచి వచ్చిన ఆరు కంపెనీల వార్లకు ప్రజలందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తునన్నారు. ఇట్టి కార్యక్రమంలో, వైస్ ఎంపీపీ జీడిపల్లి నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ రామ్మోహన్, యేల్పుగొండ రవీందర్ రావు, స్థానిక ఎంపిటిసి మధుసూదన్ రావు, పూల్చంద్ నాయక్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు శేఖర్, నారాయణ, రెనా చంద్రు నాయక్, శ్రీను నాయక్, లతా రమేష్, తాజా మాజీ సర్పంచులు తిరుపతిరావు, రవీందర్ రెడ్డి, లింగారెడ్డి, నారాయణ, నీలా మోహన్, జగతి జగన్, సంతోష్, ఉప సర్పంచ్లు మల్లారెడ్డి, నవీన్ రెడ్డి, రంజిత్, రవి నాయక్, మల్లేష్ యాదవ్ వివిధ కంపెనీల ప్రతినిధులు, మరియు సంతోష్ రెడ్డి, రాజు, నిరుద్యోగ యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత అమ్మాయి ఘటన పై ఎస్సీ, ఎస్టీ కమిషనర్ రాక

### – కమిషనర్ వెంకటయ్య



**కామారెడ్డి జిల్లా క్రైమ్ ప్రతినిధి (ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 10)** కామారెడ్డి జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు ఎస్సీ ఎస్టీ కమిషనర్ అండ్ చైర్మన్ శనివారం కామారెడ్డికి రావడం జరిగింది. భకి వెంకటయ్య, కామారెడ్డి జిల్లా డి.ఎస్.పి ప్రకాశ్ ,సీఐ రమణ తో కలిసి మాట్లాడారు. దళిత అమ్మాయికి జరిగిన ఘటనపై అమ్మాయికి న్యాయం జరగాలని సదుద్దేశంతో దళిత సంఘా నాయకులు దారుణాన్ని దృష్టిలో పెట్టుకొని న్యాయం చేయగలరని, పరార్ లో ఉన్న ఇంకా ఇద్దరినీ బైండోవర్ చేయాలి. లేనిచో అన్ని సంఘాలు ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాం అంబేద్కర్ జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు, మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరు బాగయ్య, మాదిగ నాయకులు బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర శివరాజ్, రాష్ట్ర బీఎస్పీ పార్టీ ఈసీ మెంబర్ బట్టన్ కి బాలరాజు, బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు హరిలాల్ నాయక్, అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మల్లయ్య, ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షులు యాదయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బట్టి వెంకటరాములు, ఎమ్మార్పీఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి మాదిగ, రాజకీయ పోరాట సమితి యూత్ అధ్యక్షులు కోటి అశోక్, కొత్తూరు గంగయ్య, అరుణ, లతా, లలిత, విద్యార్థుల జిల్లా అధ్యక్షులు విట్టల్, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థుల సంఘాలు, అంబేద్కర్ సంఘాలు, ఎమ్మార్పీఎస్ సంఘాలు, దళిత సంఘాలు, పాల్గొన్నారు. దళిత అమ్మాయి శ్యామల ను అవమానపరంగా జరిగిన దారుణాని ఖండిస్తూ బాధితురాలికి న్యాయం జరగాలని, జిల్లాలో ఇలాంటి సంఘటనలు కాకుండా ఉండాలని హెచ్చరిస్తున్నాము అని అన్నారు. కామారెడ్డి జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. బాధిత మహిళలకు కలిసి భరోసా ఇస్తూ ధైర్యం చెప్పడం జరిగింది. లేనిచో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు.

### అనుమతులు లేని మొరంను

## పట్టుకున్న రెవెన్యూ పోలీస్ అధికారులు



**బిచ్కుంద ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి)** బిచ్కుంద మండలంలోని రాజుల్ల గ్రామంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ మొరం తవ్వకాలు చేస్తున్నారని స్థానికులు తెలపడంతో బిచ్కుంద రెవెన్యూ ఆర్ఐ రవీంద్రనాథ్,మరియు పోలీస్ ఏఎస్ఐ శంకర్ తన సిబ్బందితో కలిసి జెసిబి అక్రమ మొరం రవాణా తరలిస్తున్న ట్రాక్టర్లను బిచ్కుంద పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తరలించిన గంటలోనే నిండి ఉన్న ట్రాక్టర్లను కొంతమంది పెద్దల ఒత్తిడితో వాటిని వదిలేయడం పట్ల పలువురు స్థానిక ప్రజలు ప్రభుత్వ అధికారుల తీరు ఎలా పనిచేస్తుందో దీన్నిబట్టి అర్థమవుతుందని వాపోయారు. ఇకనైనా సంబంధిత ఉన్నత అధికారులు ఇలాంటి విషయంలో తగు చర్యలు చేపట్టాలని సంబంధిత గ్రామ ప్రజలు కోరారు. ఈ విషయంపై తహసిల్దార్ సురేష్ కు వివరణ అడగగా నేను విధుల్లో లేను రేపు ఆదివారం సెలవు దినం కావున సోమవారం ఏదైనా ఉంటే మాట్లాడుదాం అని సమాధానం ఇవ్వడం కోసమేరుపు ఈ విషయంలో ఎంతమంది అధికారులకు డబ్బు రూపంలో చేతి మార్పులు జరిగాయో అని స్థానిక ప్రజలు గుసగుసలాడుతున్నారు.

### బడుగు, బలహీన వర్గాల

## ఆశా జ్యోతి పోచారం శ్రీనివాస్ రెడ్డి

### – ఘనంగా మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



**రుద్రూర్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :** బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి, పేద ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి అని బీఆర్ ఎస్ పార్టీ నాయకులు పత్తి లక్ష్మణ్ అన్నారు. రుద్రూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలల్లో బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మాజీ స్పీకర్, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి 75 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రుద్రూర్ గ్రామంలోని బస్టాండ్ ప్రాంగణంలో పార్టీ మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్ ఆధ్వర్యంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరినొకరు పంచుకుంటూ జన్మదిన వేడుకలను ఘనంగా జరుకున్నారు. నిరంతరం ప్రజల కోసం శ్రమించిన నాయకుడు, ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తి పోచారం శ్రీనివాస్ రెడ్డి అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి నారోజీ గంగారాం, వైస్ ఎంపిపి నట్కరి సాయిలు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నేరుగంటి బాలరాజు, మాజీ విండో చైర్మన్ పత్తి రాము, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తోట్ల గంగారాం, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తోట సంగయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామారెడ్డి పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సై బాధ్యతలు స్వీకరణ.

**కామారెడ్డి జిల్లా రామారెడ్డి (ప్రజా జ్యోతి ఫిబ్రవరి 10)** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా పిట్లం నుండి బదిలీపై శనివారం విజయ్ కొండ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, అసాంఘిక కార్యక్రమాలు, పేకాట, అక్రమ మద్యం, లాంటి కార్యక్రమాలకు పాల్పడిన సహించేది లేదని వీటిపై ప్రత్యేక నిఘా పెట్టడం జరుగుతుందని అన్నారు. పదవి బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సై కి పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు




### సదాశివనగర్

## సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు సన్మానం



**సదాశివనగర్, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ ను లింగంపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు లింగారావు మర్యాదపూర్వకంగా కలిసి శనివారం శాలువాతో సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవైఎఫ్ యూత్ ఫోర్సు మెంబర్స్ రాజశేఖర్ రెడ్డి,సంతోష్ శెట్టి తదితరులు ఉన్నారు.

### బీఆర్ఎస్ పార్టీ నుండి

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 10.** కామారెడ్డి పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ 41 వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కాల గణేష్ గారు, కో ఆప్షన్ మెంబెర్ మాసూద్ శనివారం వారి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షేరు, ఇంతియాజ్, అతీక్, ఫైసల్ పాల్గొన్నారు.

### బిచ్కుందలో రామాలయానికి

## చెందిన 100 కోట్ల భూమి అన్యక్రాంతం





**బిచ్కుంద ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి)** మానవునికి కష్టం వస్తే దేవుడా నువ్వే దిక్కు అంటూ దేవుని స్మరించుకుంటడు కానీ దేవుడికే కష్టం వస్తే ఎవరికి చెప్పుకోవాలో తెలియని వింత పరిస్థితి కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో నెలకొంది. వివరాల్లోకి వెళ్ళినట్లయితే కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో రామాలయానికి రెండు ఎకరాల ఇరవై రెండు గుంటల భూమిని గతంలో పనిచేసిన ఎండోమెంట్ చైర్మన్లు బడా వ్యాపారులకు అప్పనంగా కట్టబెట్టిన వైనం బిచ్కుందలో నెలకొంది అంటూ ప్రస్తుత ఎండోమెంట్ చైర్మన్ హాజీ బాల్ రాజ్ వ్యాఖ్యానించారు. బిచ్కుంద మండల కేంద్రంలో సర్వేనెంబర్ 1092 లో(29) గుంటల భూమి ఉండగా సర్వేనెంబర్ 1094 (1-33) గుంటల భూమి ఉంది మొత్తం కలిపి రామాలయానికి రెండు ఎకరాల 22 గుంటల భూమి స్థిరాస్తి రూపంగా ఉండగా ఇందులో సర్వేనెంబర్ 1094 (1-33) గుంటల భూమి నుండి కొంత భూభాగాన్ని కమర్షియల్ గా కోట్లు విలువ చేసే భూభాగాన్ని గత చైర్మన్ ల తప్పిదం వల్ల 100 కోట్ల భూమి అన్యక్రాంతమైందని ప్రస్తుత రామాలయం చైర్మన్ హాజీ బాల్ రాజ్ విమర్శించారు.

**ఎండోమెంట్ పరిధిలో ఉన్న భూములను ఎవరు కొన్నారు?**
**ఎలా కొన్నారు?**
**ఎలా రిజిస్ట్రేషన్ జరిగింది?**

అన్నది సమాధానం లేని ప్రశ్నగా మిగిలింది. అయోధ్య రామ మందిరానికి ప్రతి చిన్న పల్లె నుండి వారికి చేతనైన సాయం చేస్తుంటే బిచ్కుంద రామాలయా భూములను మెక్కిన వారు మాత్రం కిక్కురుమనడం లేదు. సర్వేనెంబర్ 1094 నుండి 29 మందికి భూమి అమ్మకాలు జరగగా 6 గురు మాత్రమే గృహ నిర్మాణం చేయగా మిగతావారి దగ్గర స్థల రూపంలో కబ్జాలో ఉండడం గమనార్హం.వీరు కొన్నప్పుడు ఆలయ భూములు నామమాత్రపు ధరలు గానే ఉండగా నేడు గజం భూమి 90 వేలకు పైచిలుకు ధరలుగా ఉండడంతో సుమారు 100 కోట్ల భూమి అన్యకాంతమైంది. ఈ భూముల విషయమై కొలిక్కి రాకపోవడానికి గల కారణం చేసిన వారు ప్రతి రాజకీయ పార్టీలో ఇద్దరు ముగ్గురు భూమి కొనుగోలుదారులు ఉండడంతో వారి పరపతిని ఉపయోగించి హైకోర్టులో సైతం స్టేను తీసుకొచ్చి కేసులు ముందుకు కదలనివ్వడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా రామాలయ భూమి వివాదంపై ఎండోమెంట్ అధికారులు చర్యలు తీసుకుంటారా? లేక చోద్యం చూస్తారా? అంటూ గ్రామ ప్రజలు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారు.

# ప్రభుత్వ విద్యాలయాల్లో ఉన్నతమైన సౌకర్యాలు

* జిల్లా కలెక్టర్ రాజర్షి షా
* పదవ తరగతి విద్యార్థుల జీవితానికి తొలి మలుపు
* టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్



మెదక్ ప్రజా జ్యోతి : ప్రభుత్వ విద్యాలయాలతో పాటు వసతి గృహాలలో ఉన్నతమైన సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా విద్యార్థులకు సూచించారు. శనివారం స్థానిక టీఎన్జీవో భవన్లో వెనుకబడిన తరగతుల జిల్లా శాఖ ఆధ్వర్యంలో 10 వ తరగతి విద్యార్థులకు జిల్లా అధికారి మంగ నాగరాజు గౌడ్ ఏర్పాటుచేసిన ప్రేరణ తరగతుల కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఇష్టపడి చదవాలన్నారు. హాస్టల్లో ఉండే విద్యార్థుల కోసం ప్రత్యేక స్టడీ హవర్స్ ప్రత్యేక టూటర్స్ లను నియమించి అనుభవం గల నిపుణులతో ప్రేరణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతకుముందు టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల జీవితానికి తొలి మైలురాయిని దానిని అధిగమించే దిశగా అడుగులు వేయాలన్నారు. జీవితంలో ఏది సాధించాలన్నా చదువు తప్పనిసరని, సందేహాలు తొలగించుకోవడానికే ప్రేరణ తరగతులు బాగా ఉపయోగపడుతాయని అన్నారు. ప్రేరణ వల్ల ఎన్నో కొత్త విషయాలు తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. బలహీనంగా ఉన్న సబ్జక్టులపై సమయం కేటాయించి శ్రద్ధతో కృషి చేస్తే ఖచ్చితంగా పట్టు సాధిస్తారన్నారు. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక రంగంలో ప్రతిభ ఉంటుందని, దానిని గ్రహించుకొని పట్టుదలతో ప్రయత్నిస్తే ఆయా రంగాలలో విజయం సాధిస్తారన్నారు. సామాన్యులుగా ఉండి అత్యున్నత స్థాయికి చేరిన మాజీ మరియు ప్రస్తుత రాష్ట్రపతులు అబ్దుల్ కలాం ద్రౌపదీ ముర్ము లాంటి వారితో స్ఫూర్తి పొందాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడి విద్యార్థులకు దిశా నిర్దేశం చేసి వారిలో ప్రేరణ నింపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్, మున్సిపల్ ఎంప్లాయిస్ రాష్ట్ర ఫోరమ్ ప్రధాన కార్యదర్శి వెంకట గోపాల్ టీఎన్జీవో జిల్లా ఉపాధ్యక్షులు మంగ మనోహర్, వసతి గృహ సంక్షేమ శాఖ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఉమా, గాయత్రి, జ్యోతి, ప్రణయ్, స్వామి, సుమన్, భాను సింగ్, నవీన్, మహేందర్ రెడ్డి తదితర సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు నగదు పురస్కారం



* అందజేసిన ప్రవాస భారతీయుడు
* దాత వెల్దండి సత్యనారాయణ

హుస్నాబాద్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం 2022- 23 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పాసై ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రథమ, ద్వితీయ విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో దాత వెల్దండి సత్యనారాయణ తన తండ్రి వెల్దండి చంద్రమౌళి జ్ఞాపకార్థం పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో మొదటి, ద్వితీయ స్థానాలు సంపాదించిన విద్యార్థినీ విద్యార్థులకు 8వేలు, 5వేలు రూపాయలు చొప్పున నగదు బహుమతి ఇచ్చారు. ప్రతిసారి కూడా పదవ తరగతిలో ఉత్తీర్ణమైన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహం అందజేస్తానని, పాఠశాలకు కావలసిన స్పోర్ట్స్ మెటీరియల్ అందజేస్తారని చెప్పడం జరిగింది. గతంలో ఈ పాఠశాలకు 100 కుర్చీలను విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు. విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల, గురువుల యొక్క మాట వింటే భవిష్యత్తులో కచ్చితంగా విజయం సాధిస్తారని అలాగే ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగితే అనుకున్నది సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్పర్సన్ అయిలేని అనిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసుదేవ రెడ్డి, ఉపాధ్యాయులు లక్కిరెడ్డి వీరారెడ్డి, ఉప్పుల వెంకట రమణారెడ్డి, బండారి సువర్ణ లీల, బింగి మార్కండేయ, పంజా రాజమల్లు, గోస్కుల రమేష్, శ్రీనివాస్, సుభాష్, శకుంతల, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన వారోత్సవాలు ముగింపు సభ

ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత



హుస్నాబాద్, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో యువజన వారోత్సవాలు ముగింపు సభ నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ఇద్దరు యోధుల స్వామి వివేకానంద నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతుల సందర్భంగా యువజన వారోత్సవాలు జనవరి మొదటి వారంలో నిర్వహించడం జరిగిందని అన్నారు. క్రికెట్, వాలీబాల్, వ్యాసరచన పోటీలలో ఆడి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థి దశ నుండే గెలుపోటములు అలవాటు చేస్తూ గెలిచిన వారు మరింత ముందు వెళ్ళడానికి ఓడిపోయిన వాళ్ళు గెలవడం కోసం ప్రయత్నం చేయాలని యువతలో ఉన్న నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ప్రతి సంవత్సరం అవకాశం ఉంటుంది అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వామి వివేకానంద నిదర్శంగా తీసుకొని ఈ యొక్క దేశం కోసం దేశభక్తి కోసం ఈ దేశం కోసం అవసరమైతే యుద్ధమస్తే పనిచేయడానికి సిద్ధంగా ఉండాలని మాట్లాడారు. అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ దేశంలో అనేక ఉద్యమాలలో కీలక పాత్ర పోషించి కాశ్మీర్ ప్రాంతంలో జెండా ఎగురవేయడం కానీ అస్సాం ని కాపాడటంలో కానీ, ఓటు హక్కును 18వ సంవత్సరల వయసుకు కుదించడంలో ఉద్యమం చేయడనికి విద్యార్థి పరిషత్ కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. భారతదేశం ను ఇండియ అని పిలవద్దు భారత్ అని పిలవాలని 61వ రాజ్యాంగ సవరణ ద్వారా భారత్ గా పిలుచుకోవడానికి కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కర్యసమితి సభ్యుడు వివేక్ వర్ధన్, జిల్లా సంఘటన మంత్రి లక్ష్మీపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆదిత్య, నగర కార్యదర్శి రాకేష్, రాజేష్, రాహుల్, సందీప్, చరణ్, సంతోష్, విద్యార్థి పరిషత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పివి నరసింహారావుకు భారతరత్న అవార్డు రావడం సంతోషకరం

* ఈ ప్రాంత బిడ్డలుగా మనకు ఎంతో గర్వకారణం
* గొప్ప గొప్ప పదవులకే వన్నె తెచ్చిన నాయకుడు
* టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి



హుస్నాబాద్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన పీవీ నరసింహారావుకు భారత అత్యున్నత పురస్కారం భారతరత్నం అవార్డు రావడం సంతోషకరమని ఈ ప్రాంత వాసులుగా మనకు గర్వకారణమని టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు బిడ్డ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వంగర గ్రామానికి చెందిన మన ప్రాంత వాసు బిడ్డను గౌరవించి భారతరత్న ఇచ్చినందుకు ఈ ప్రాంత బిడ్డలుగా మనం ఎంతో సంతోష పడాల్సిన రోజు అన్నారు. పివి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నుండి కాకతీయ పత్రికకు విలేకరిగా స్టూడెంట్ లీడర్ గా, నిజాంకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన నాయకుడిగా, చాందా క్యాంపులో కూడా ఉన్న నాయకుడు స్వతంత్రం వచ్చిన తర్వాత కరీంనగర్ పార్లమెంటుకు పోటీ చేసిన నాయకుడు నాలుగుసార్లు మంథని ఎమ్మెల్యే గెలుపొందిన నాయకుడు అన్నారు. విద్యాశాఖ, దేవాదాయ శాఖ, వ్యవసాయ శాఖ మంత్రిగా రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా దేశానికి ప్రధానమంత్రిగా ఎన్నో పదవులు ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ పివి నరసింహారావు ను ఎంతో గౌరవించడం జరిగింది అదే గౌరవంతో పివి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు భారతదేశం ఎంతో సంక్షోభంలో ఉండగా అట్టి సంక్షోభాన్ని తప్పించి దేశ సంస్కరణల కోసం సంస్కరణలను తీసుకొచ్చి దేశ సంపాదన నేడు ఈ పొజిషన్ లో ఉండడానికి నాటి సంస్కరణలు పీవీ చేసినవే అని కొనియాడారు. పివి కేసీఆర్ తన సొంత గ్రామమైన చింతమడకకు ఇంటికి 10 లక్షలు ఇచ్చినట్టుగా స్వార్థపూరిత రాజకీయాలు చేయని నాయకుడు పీవీ నరసింహారావు అన్నారు. నా ప్రాంతము అని ఆలోచన గనుక చేసి ఉంటే ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేవాడు కానీ నా రాష్ట్రమే కాదు నా దేశము ముఖ్యమని దేశ ప్రజల కోసం అనునిత్యం ఆలోచన చేసిన నాయకుడు మన పీవీ నరసింహారావు అన్నారు. ఎలాంటి స్వార్థపూరిత మూగ ఆలోచన చేయకుండా దేశ ప్రజల క్షేమమే మా క్షేమమని ఆనాడు ఆలోచన చేసిన నాయకుడు అన్నారు. పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వడం చాలా సంతోషకరం కానీ కేంద్రంలో నరేంద్ర మోడీ ఎలక్షన్ల ముందు ప్రకటించడం చాలా బాధాకరం ఈ భారతరత్న అవార్డును తాను ప్రధానిగా అయిన ఐదు సంవత్సరాల లోపు గనుక ప్రకటించి ఉంటే ఇంకా ఎక్కువ సంతోషించే వారిని ఇది ఓట్ల రాజకీయమే అని ప్రజలు మాట్లాడుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య , మండల పార్టీ అధ్యక్షుడు బంక చందు,పోతారం ( ఎస్ ) మాజీ ఎంపిటిసి బొమ్మగాని హరిబాబు, మాజీ పట్టణ అధ్యక్షుడు అక్క శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, వె న్నె రాజు, బూరుగు కృష్ణ స్వామి, పున్న సది,పెరు మండ్ల నర్సా గౌడ్, వివి రమణ , బిక్య నాయక్, గట్టు శ్రీని వాస్ గౌడ్, పచ్చిమట్ల అశోక్ గౌడ్, గట్టు సాయి గౌడ్, ఇజ్జగిరి అనిల్, సాగర్, రమేష్, వెంకట్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ విద్యార్థులు ఆక్సిజన్ పార్క్ సందర్శన



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ టెక్నో హైస్కూల్ నర్సరీ,ఎల్కేజీ ,యూకేజీ విద్యార్థులు ఆక్సిజన్ పార్క్ మరియు పద్మ నర్సరీలను సందర్శించి,వృక్షో రక్షతి రక్షిత అను నినాదంతో మొక్కలను పెంచే విధానము,రకరకాల పుష్పాలను పెంచే విధానాన్ని తెలుసుకొని,వారిలో నూతన ఉత్తేజాన్ని పొందారు. తదుపరి ఆక్సిజన్ పార్కులను సందర్శించి. వివిధ రకాల ఆటపాటలతో ఆనందాన్ని పొందారు.ఈ సందర్భంగా ట్రస్మా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు పాఠశాల కరస్పాండెంట్ జగ్గు మల్లారెడ్డి మాట్లాడుతూ.విద్యార్థులకు చదువే కాకుండా వివిధ రకాల ఫీల్డ్ టిప్స్ మరియు ఆటల పట్ల వారికి ఆసక్తిని కలిగించాలని,ఇలాంటి ఫీల్డ్ ట్రిప్పులను కాకతీయ టెక్నో హైస్కూల్ నిర్వహిస్తుందన్నారు.విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉండాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కవిత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## దైవచింతనతో మానసిక ప్రశాంతత

* జడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్



జహీరాబాద్, ఫిబ్రవరి 10( ప్రజా జ్యోతి న్యూస్) దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, మానవుడి జీవితంలో ప్రశాంతత అవసరమని రాయికోడ్ జడ్పిటిసి సభ్యులు మల్లి కార్జున్ పాటిల్ అన్నారు. శనివారం ఝరాసంగం మండలంలోని కుప్పా నగర్ శ్రీ గుబ్బడి సంగమేశ్వర స్వామి దేవాలయంలో మాఘ అమావాస్య పూజలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు, గుబ్బడి సంగమేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకం,నైవేద్యం, మహా మంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని గ్రామానికి చెందిన షెట్కార్ రాజశేఖర్ కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు పండరినాథ్, నాయకులు నరసింహులు, శంకర్, సత్య నారాయణ, ప్రశాంత్ పటీల్, కె వి కే సిద్దన్న, మాణిక్ పాటిల్, పండరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు



కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 10 మండల పరిధిలోని పాంపల్లి అంగన్వాడి కేంద్రంలో శనివారం ఐసిడిఎస్ రైలాపూర్ సెక్టర్ సూపర్వైజర్ లక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్ రాణి గ్రామంలోని గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు .ఈ సందర్భంగా గర్భిణీలకు బాలింతలకు సూపర్వైజర్ లక్ష్మి రక్తహీనత గురించి అవగాహన కల్పించారు గర్భిణీలు పోషక విలువలు కూడిన పౌష్టికాహారం పాలు, గుడ్లు, ఆకుకూరలు పప్పు దినుసులు ,తదితర పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకుంటే రక్తహీనతను అధిగమించవచ్చన్నారు అంగన్వాడి కేంద్రంలో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అనంతరం గర్భిణీలకు బాలింతలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుగుణ సుశీల ఆశా వర్కర్ వినోద ఆయా పోచమ్మ గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు

## మాదిగ ఉద్యోగుల సదస్సు జయప్రదం చేయండి

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ నాయకత్వంలో మాదిగ ఉద్యోగుల సదస్సు 11 ఫిబ్రవరినా ఉదయం 11 గంటలకు ఉస్మానియా యూనివర్సిటీ లోని ప్రొఫెసర్ రామ్ రెడ్డి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ లో జరుగుతుందని ఎమ్మార్పిఎస్ టి ఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమైన మాదిగ ఉద్యోగులు, మాదిగ మేధావులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని కోరారు.

## చెరువు వద్దకు వెళ్లేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


సిఐ రేణుక రెడ్డి..



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో మెదక్ జిల్లా ఎస్పీ బి బాల స్వామి ఆదేశాల మేరకు సిఐ రేణుక రెడ్డి మల్కాపూర్ చెరువు పై ప్రమాద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది.. అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడుతూ లోతుగా ఉన్నటువంటి చెరువుల్లో ప్రజలు బట్టలు ఉతకడానికి వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని.. ఈత రాకుండా చెరువులు దిగవద్దని అన్నారు.. జాలర్లు చేపలు పట్టడానికి వెళ్ళినప్పుడు కరెంటు తీగలను ఉపయోగించి చేపలను పట్టవద్దని అలా చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయన్నారు.. మద్యం మత్తులో జాలర్లు చెరువులో దిగి ప్రమాదాలకు గురి కావద్దని తల్లిదండ్రులు మైనర్లను పిల్లలను చెరువుల ప్రాంతాలకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.. ఈ అవగాహన కార్యక్రమంలో సిఐ రేణుక రెడ్డి, ఎస్సై శంకర్, విలేజ్ స్పెషల్ ఆఫీసర్ రమేష్, పంచాయతీ కార్యదర్శి స్వప్న, గ్రామ ప్రజలు జాలర్లు పాల్గొన్నారు.

## సమతుల్య బడ్జెట్

జిల్లా అధ్యక్షులు నరేందర్



మెదక్ ప్రజాజ్యోతి : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క అన్ని వర్గాల ప్రజలకు ఆమో దయోగ్యమైన బడ్జెట్ను ప్రవేశపెట్టారని టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దొంతి నరేందర్ అన్నారు. వ్యవసాయానికి నీటిపారుదల రంగానికి, బీ సి,ఎస్ సి, ఎస్టి మైనారిటీ సంక్షేమం కోసం, విద్యా వైద్య వివిధ రంగాలలో సమాంతరంగా బడ్జెట్ ప్రవేశపెట్టి ప్రభుత్వం ప్రజా ప్రభు త్వంగా నిరూపించుకుంది.



## ఏడుపాయల అభివృద్ధికి చొరవ చూపండి

సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి పత్రాని అందజేసిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

మెదక్ ప్రజాజ్యోతి : మెదక్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గభవాని దేవస్థానం ను సుందరీకరణగా తీర్చిదిద్దడమే కాకుండా తెలంగాణకే తలమానికంగా ఏడుపాయల దేవస్థానం అభివృద్ధికి చొరవ చూపాలని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ శనివారం అసెంబ్లీ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి పత్రాని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ మెదక్ జిల్లాను తెలంగాణ రాష్ట్రంలో నెంబర్ 1 జిల్లాగా తీర్చిదిద్దడమే ముఖ్య ఉద్దేశ్యం అని ఆయన తెలిపారు. ఏడుపాయల వన దుర్గమాతను తెలంగాణ రాష్ట్రమే కాకుండా చుట్టూ ప్రక్కల ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక నుండి భారీగా భక్తులు తరలివస్తుంటారని, వారికి తాత్కాలికంగా మౌలిక వసతులు కాకుండా పర్మనెంట్ గా వసతులు కల్పించేందుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించానని ఆయన పేర్కొన్నారు.

## మంత్రి పొన్నం అభ్యర్థనపై స్పందించిన కేంద్ర మంత్రి



హుస్నాబాద్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి):హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్ అభ్యర్థన మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఎన్నికల సమయంలో హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట అభివృద్ధి కొరకు పాటు పడుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీ మేరకు ఎల్లమ్మ చెరువు ప్రాధాన్యతను, చారిత్రాత్మక నేపథ్యాన్ని తెలియ జేస్తూ కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ ఎల్లమ్మ చెరువు కట్ట యొక్క సుందరీకరణ లో భాగంగా లైటింగ్ సిస్టమ్,లేజర్ లైట్, మ్యూజిక్ ఫౌంటెన్ సిస్టమ్, ఓపెన్ జిమ్, బోటింగ్ తోపాటు పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేసే సౌకర్యాల తోపాటు ప్రాంత ప్రజల ఇలవేల్పుగా కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా పేరు గాంచిన, రాష్ట్ర స్థాయిలో అతి పెద్ద ఎల్లమ్మ తల్లిగా పెరుగాంచిన ఎల్లమ్మ దేవాలయ ప్రతిష్ఠ తను పెంచే విధంగా భక్తుల సౌకర్యార్థం దేవస్థానంలో పలు వసతులు ఏర్పాటు చేయుటకు నిధులు కేటాయింపు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని లేఖ ద్వారా కోరారు. మంత్రి అభ్యర్థనపై స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెంటనే చర్యలు చేపడుతామని లేఖ ద్వారా తిరిగి తెలిపారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

హుస్నాబాద్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి): గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15వ తేదీని రాష్ట్ర ప్రభుత్వం ఆప్షనల్ హాలిడే ప్రకటించినందుకు శనివారం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కృషి చేసిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్ర పటాలకు గిరిజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశంతో రాష్ట్రవ్యాప్తంగా గిరిజన నాయకులు, ఉద్యోగులు శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ప్రొఫెసర్ వీరన్న నాయక్ తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని 5 మండలాల గిరిజన తండాల ప్రజలు, నాయకులు, ఉద్యోగులు హుస్నాబాద్ పట్టణంలో నిర్మిస్తున్న బంజారా భవన్ వద్ద ఫిబ్రవరి 15వ తేదీ జరగనున్న సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

– మండల విద్యాధికారి బన్నాజి

– వాణి విద్యాలయంలో బహుమతుల ప్రధానోత్సవం



**వేములవాడ, ఫిబ్రవరి 10, (విజన్ ఆంధ్ర):** వేములవాడ పట్టణంలోని వాణి విద్యాలయంలో గణతంత్ర్య దినోత్సవంలో భాగంగా నిర్వహించిన వివిధ క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శనివారం బహుమతుల ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. దీనికి మండల విద్యాధికారి బన్నాజి ముఖ్య అతిథిగా హాజరై, క్రీడల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈవో బన్నాజి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. నైపుణ్యాలను కనబరిచి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలన్నారు. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఆటల వైపు ఆసక్తి కనబరచాలని తెలిపారు. అన్ని రంగాలలో రాణిస్తూ, ఉజ్వల భవిష్యత్తుకు మార్గాలు అన్వేషించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గంగాపురి చౌరస్తాను ఆనుకుని వే బ్రిడ్జి

– ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకం

– రోడ్డుపై అస్తవ్యస్తంగా నిలుస్తున్న ఇసుక లారీలు



**మంథని, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి)** మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి స్టేజ్ ప్రధాన రహదారి చౌరస్తా వద్ద సత్య సాయి పారా బాయిల్డ్ రైస్ మిల్ యజమానులు నిర్మించిన వే బ్రిడ్జి ప్రయాణికులకు ప్రాణ సంకటంగా తయారయింది. ఈ మార్గంలో ప్రయాణించాలంటే ప్రజలు, వాహనదారులు జంకుతున్నారు. లారీల మధ్య సర్కస్ పీట్లతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇసుక లారీల డ్రైవర్లు నడి రోడ్డుపై అస్తవ్యస్తంగా లారీలు నిలపడంతో ఎటు వెళ్లాలో తెలియక వాహనదారులు అయోమయానికి గురవుతున్నారు. ఈ క్రమంలో లారీ డ్రైవర్లకు వాహనదారులకు మధ్య గొడవలు చోటుచేసుకుంటున్నాయి. దీనికి తోడు చౌరస్తా కావడంతో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు వద్ద భారీ ఇసుక వాహనాలు తిప్పడానికి డ్రైవర్ లు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇసుక లారీల దుమ్ము ధూళి వల్ల గంగాపురి గ్రామ ప్రజలు అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలు అవుతున్నారు. లారీల వల్ల తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తక్షణమే వే బ్రిడ్జి కాంటాను గంగాపురి చౌరస్తా నుంచి తరలించాలని స్థానిక ప్రజలు జిల్లా ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

– పిచ్చి మొక్కల మధ్య క్రీడా పరికరాలు






**మంథని, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి)** పాఠశాలల విద్యార్థులకు ఆటల్లో నైపుణ్యం సాధించడానికి ప్రభుత్వం ఉన్నత లక్ష్యంతో చేపట్టిన క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి. క్రీడా ప్రాంగణాల ఆలనా పాలన కరువై వేలాది రూపాయలు మట్టి కొట్టుకుపోయాయి. ఊరు చివర్లో క్రీడా ప్రాంగణాలు మొక్కుబడిగా ఏర్పాటు చేసి అధికారులు ప్రజాప్రతినిధులు చేతులు దులుపుకున్నారు. ఆట వస్తువులు పరికరాలు ఎక్కడ మచ్చుకైనా కనిపించడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉండగా పిఈటి టీచర్ల నియామకం లేకపోవడంతో విద్యార్థులకు ఆటలు నేర్పే వారే కరువయ్యారు. వ్యాయామ క్రీడా పరికరాలు పాఠశాల గదుల్లో వేసి తాళాలు వేయడంతో మట్టి కొట్టుకుపోతున్నాయి. ప్రభుత్వ లక్ష్యం సరియైనదే అయినా దాని నిర్వహణ కరువై ఆశించిన లక్ష్యం చేరుకోలేకపోతున్నది. సంధ్యట్లో సడే మియా లాగా క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు కేటాయించిన నిధులు అన్యాక్రాంతం అయిపోయాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అయినా క్రీడా ప్రాంగణాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులను క్రీడా నైపుణ్యంలో తీర్చిదిద్దవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## ఫిబ్రవరి 24 నుండి 27 వరకు

# టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షల నిర్వహణ

– జిల్లా విద్యాశాఖ అధికారి డిమాధవి

**ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండు పూటల టిటిసి డ్రాయింగ్, టైలరింగ్ లోయర్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలు**

దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు www.bse.telangana.gov.in వెబ్సైట్ నుండి హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోవాలి



**పెద్దపెల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఫిబ్రవరి-10:** టెక్నికల్ సర్టిఫికెట్ పరీక్షలకు సంబంధించి జిల్లాలో టిటిసి డ్రాయింగ్, టైలరింగ్ పరీక్షలు ఫిబ్రవరి 24 నుండి 27 వరకు నిర్వహించ నున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు www.bse.telangana.gov.in వెబ్సైట్ నుండి హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోవాలనీ, పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఇండియన్ మిషన్ ఉన్నత పాఠశాల (తెలుగు మీడియం) నందు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు పూటలా హాయ్యర్, లోయర్ గ్రేడ్ పరీక్షలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు సకాలంలో పరీక్షలకు హాజరుకావాలని డి.మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

# ఫిబ్రవరి 12న సదరం స్లాట్ బుకింగ్

– డిఆర్‌డిఓ – వి శ్రీధర్

**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఫిబ్రవరి -10:** దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం ఫిబ్రవరి 12న సోమవారం ఉదయం 11-35 గంటల నుండి మీ- సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి. శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్నవారు రెన్యువల్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని, దృష్టి లోపం ఉన్నవారు ఫిబ్రవరి 15, మార్చ్ 14 తేదీలలో నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు ఫిబ్రవరి 22, మార్చ్ 21 తేదీల స్లాట్ కొరకు, వినికిడి లోపం గలవారు ఫిబ్రవరి 29, మార్చ్ 28 నాటి స్లాట్ నమోదు కొరకు ఫిబ్రవరి 12న ఉదయం 11-35 గంటల నుండి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని, దివ్యాంగుల రసీదుతో పాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్ట్ లను తీసుకొని రావాలని డి.ఆర్.డి.ఓ. శ్రీధర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరణ

● కార్పొరేట్ కళాశాలలకు దీటుగా సౌకర్యాలు ● విశాలమైన గ్రంథాలయం, ల్యాబ్‌లు



**జమ్మికుంట, ఫిబ్రవరి10( ప్రజా జ్యోతి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ పొంది ఉన్నత విద్యను అభ్యసించి తమ జీవితాలను బంగారు మయం చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాజశేఖర్ అన్నారు.. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో శనివారం తెలంగాణ ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ అధ్యాపక సంఘం రూపొందించిన డిగ్రీ అడ్మిషన్ల పోస్టర్ ని ప్రిన్సిపల్ డాక్టర్ బి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘ రాష్ట్ర సెక్రటరీ డాక్టర్ కదారి సురేందర్ రెడ్డి గారు ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు పెంపొందించేందుకుగాను పోస్టర్లను రూపొందించి ప్రతి కళాశాలకు అందజేస్తున్నారని అంతేకాకుండా వారు స్వయంగా అడ్మిషన్ల కోసం జూనియర్ కళాశాలను సందర్శిస్తున్నారని అన్నారు. వారి మార్గ దర్శకత్వంలో మా ఆధ్యాపక బృందం కూడా వివిధ జూనియర్ కళాశాలలను అలాగే మోడల్ స్కూళ్లను సందర్శించి అడ్మిషన్లు పెంపొందించేందుకు విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో పి హెచ్ డి ,నెట్, సెట్ అర్హత కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని అన్నారు. టీఎస్ కేసి ద్వారా ఉద్యోగాలకు అవసరమయ్యే కంప్యూటర్ శిక్షణ, భాష నైపుణ్యాలను , ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న వ్యక్తిత్వ వికాసహాలను పెంపొందించడమే కాకుండా సామాజిక సేవ చేయడం విద్యార్థుల బాధ్యతగా ప్రభుత్వ కళాశాలలు విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాయని వారు కొనియాడారు. అలాగే డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,గ్రంథాలయాల్లో ఇ బుక్స్ అందుబాటులో ఉన్నాయని, యువతరంగం కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సాంస్కృతిక కళలను వెలికి తీయడం జరుగుతుందని, జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టు ద్వారా విద్యార్థులను పరిశోధన వైపు అడుగులు వేసే విధంగా నైపుణ్యాలను పెంపొందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ప్రగతికి సోపానాలు కాబట్టి ఇట్టి అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకొని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ప్రిన్సిపాల్ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ సెక్రెటరీ,టిజిసిజిటిఏ కళాశాల యూనిట్ అధ్యక్షులు డాక్టర్ ఎం.రామ మోహన్ రావు , సెక్రటరీ రేణ ఈశ్వరయ్య అధ్యాపకులు మహేందర్ రావు, డాక్టర్ బి. సువర్ణ, వి .స్వరూప రాణి, డాక్టర్ ఇ.రవి, ఎల్ .రవీందర్, దేవేందర్ రెడ్డి, మమత, అనూష, అరుణ్ రాజ్, సాయి ,శ్రీనివాస్ లైబ్రేరియన్ ఎ.భీమారావు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖని దంపతుల ఔదార్యం

– దేహ దానానికి ముందుకు సదాశయ ఫౌండేషన్‌కు అంగీకార పత్రాలు అందజేత



**గోదావరిఖని, ఫిబ్రవరి10 (ప్రజా జ్యోతి)** మరణానంతరం తమ దేహాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు గోదావరిఖని కి చెందిన కామని రామస్వామి, సరోజ దంపతులు.స్థానిక మెడికల్ కాలేజీకు దేహాలను ఇస్తామని ప్రకటించారు. రామగుండం హౌజింగ్ బోర్డ్ లోని శ్రీసీతారామాంజనేయ పిరమిడ్ ధ్యానమందిరంలో శనివారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్ర, అవయవ, శరీర దానం ఆవశ్యకతపై ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్. లింగమూర్తి, ప్రతినిధులు కే.ఎస్.వాసు, రాములు అవగాహన కల్పించారు. స్పందించిన స్థానిక ఫెర్టిలైజర్ సిటీకి చెందిన పిరమిడ్ ధ్యాన శిక్షకురాలు కామని సరోజ,రామస్వామి దంపతులు తమ మరణానంతరం మెడికల్ కళాశాలకు దేహ దానం చేస్తామని అంగీకారం తెలిపారు.అంగీకార పత్రాలపై సంతకాలు చేసి సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులకు అందజేశారు. మెడికల్ విద్యార్థుల వైద్య విద్యకు, పరిశోధనలకు దోహదపడేందుకు, దేహదానం చేయడానికి దంపతులు ముందుకు రావడం స్ఫూర్తి దాయకమని ఫౌండేషన్ ప్రతినిధులు కొనియాడారు. అనంతరం దంపతులకు సదాశయ ఫౌండేషన్ ద్వారా అభినందన పత్రంతోపాటు డోనర్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బోళ్ల చంద్రశేఖర్, నర్సింహాచారి, పిరమిడ్ ధ్యాన మందిర్ నిర్వాహకులు కన్నాల రాంచందర్, భూలక్ష్మి, సీనియర్ ధ్యాన మాస్టర్ తోట్ల దత్తు పాల్గొన్నారు.

# గద్దర్ విగ్రహా ప్రతిష్ఠాపనకు భూమి పూజ




**కథలాపూర్, ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి):** మండలంలోని భూషణ్రావుపేట గ్రామంలో త్వరలో ప్రజాయుద్ధనౌక గద్దర్ విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్నట్లు సామాజిక తెలంగాణ ధూమ్.. ధాం..రాష్ట్ర కన్వీనర్ మర్రిపెల్లి రవీందర్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నంది అవార్డులను గద్దర్ అవార్డులుగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భూషణ్రావు పేట జ్యోతిబాపూలె, సావిత్రి బాయిపూలే చౌరస్తాలో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు, ప్రతిష్ఠాపనకు సోమవారం భూమి పూజ నిర్వహించనున్నట్లు కార్యక్రమానికి ధూమ్ ధామ్ రూపశిల్పి అంతడుపుల నాగరాజుతో పాటు రాష్ట్రస్థాయి ప్రజాసంఘాల నాయకులు హాజరవుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో అంబేద్కర్, దళిత, ప్రజాసంఘాల నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బత్తుల నరేష్, కాశవత్తుల లక్ష్మీరాజం, యాగండ్ల రమేష్ గౌడ్, గంగాధర్, శ్రీధర్, గణేష్, రవి, ప్రదీప్, సతీష్ గౌడ్, గంగాధర్, రంజిత్, వెంకట్, హరీష్ పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యా రంగంలో రాణించి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

క్రమశిక్షణతో విలువలు పాటించాలి

మెట్‌పల్లి సీఐ లక్ష్మి నారాయణ, ఎస్ఐ చిరంజీవి











**మెట్‌పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 10 ( ప్రజా జ్యోతి) :** విద్యార్థిని, విద్యార్థులు విద్యారంగంలో రాణించడంతో పాటు క్రమశిక్షణ తో పట్టుదలతో చదువుల్లో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ నారాయణ,ఎస్ ఐ చిరంజీవి లు అన్నారు. మెట్ పల్లి పట్టణంలోని నరేంద్ర జూనియర్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని నరేందర్ రెడ్డి గార్డెన్స్ లో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా వారు పాల్గొని పాల్గొని మాట్లాడారు. ఇంటర్ విద్య అనేది భవిష్యత్తుకు పునాది అని పెడదోవా పట్టకుండా సమాజంలో పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలన్నారు. మత్తు పధార్థల వైపు వెళ్లొద్దని భవిష్యత్తుని అంధకారం చేసుకోవద్దన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు నిబంధనలు పాటిస్తూ జాగ్రత్త వహించలన్నారు. అనంతరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మెడల్స్, జ్ఞాపికలను అందజేశారు. విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలు, నాటికలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ వై వెంకటేశ్వర్ రావు, డైరెక్టర్ అంజయ్య, అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మహాలక్ష్మీ దరఖాస్తులను పరిశీలించిన

# రెవెన్యూ డివిజన్ అధికారి మధుమోహన్



**సుల్తానాబాద్ ఫిబ్రవరి 10( ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా మహాలక్ష్మి పథకంలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను పెద్దపల్లి ఆర్ డి ఓ మధు మోహన్ స్వయంగా పరిశీలించారు. శనివారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో మహాలక్ష్మి పథకంలో గృహజ్యోతి కార్యక్రమంలో భాగంగా 500 రూపాయలకు అందించే గ్యాస్ సిలిండర్ దరఖాస్తుల తో పాటు లబ్ధిదారుల ఆధార్ కార్డు రేషన్ కార్డ్ గ్యాస్ వినియోగం నంబర్ కంపెనీ పేర్లు ఎల్ పి జి నంబర్లు తదితర వివరాలను క్షుణ్ణంగా యాప్ లో డౌన్లోడ్ చేసే విధానాన్ని పరిశీలించారు ప్రతి ఒక్కరి అర్హులైన కుటుంబ ల వివరాలు క్షుణ్ణంగా పరిశీలించి డౌన్లోడ్ చేయాలని సిబ్బందికి సూచించారు ఆర్డిఓ వెంట తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ మున్సిపల్ సిబ్బంది అంగన్వాడి టీచర్లు ఆర్పీలు ఆశ వర్కర్లు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## అద్దె భవనం నుండి ప్రభుత్వ

# పాఠశాలకు మార్చిన శాఖ గ్రంథాలయం



**జమ్మికుంట, ఫిబ్రవరి10( ప్రజా జ్యోతి):** వీణవంక మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయాన్ని బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి సందర్శించిన కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశానుసారం శనివారం శాఖా గ్రంథాలయం అద్దె భవనం నుండి ప్రభుత్వ పాఠశాల భవనంలోకి మార్చామని శాఖ గ్రంథాలయ అధికారి కనుక మహాలక్ష్మి తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీణవంక మండల కేంద్రంలో గ్రంథాలయం గత 12 సంవత్సరాల నుండి అద్దె భవనంలో గ్రంథాలయ నిర్వహణ ఉండేదని అట్టి భవనం రోడ్డు విస్తరణ పనులలో భాగంగా కూల్చివేసారని పాఠకుల కోరిక మేరకు అడిషనల్ కలెక్టర్ ఆదేశానుసారం ప్రభుత్వ పాఠశాల భవనంలోకి గ్రంథాలయ పుస్తకాలని ఫర్నిచర్ ని తరలించినట్లు తెలిపారు.. పాఠక ప్రియులు గ్రూప్స్ ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు స్కూల్ విద్యార్థులు, కాలేజీ విద్యార్థులు, రోజువారి న్యూస్ పేపర్ రీడర్స్ రాగలరు కోరుతున్నాము మీకు సంబంధించిన అన్ని రకాల పుస్తకాలు న్యూస్ పేపర్స్ అందుబాటులో ఉన్నాయని అన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

# నిత్యవసర సరుకులు అందజేత



**సుల్తానాబాద్ ఫిబ్రవరి 10( ప్రజా జ్యోతి)** మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన బోగె సుమలత ఇల్లు దగ్ధం రోజువారిగా కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం గడిపేవారు శనివారం మధ్యాహ్నం టైంలో ఒక్కసారిగా తన ఇంటి నుండి పొగతో కూడిన మంటలు చెలరేగడంతో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. సుమారు లక్ష రూపాయల నగదు తో పాటు నిత్యవసర సరుకులు పూర్తిగా దగ్ధమైంది వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పారు సమాచారం అందుకున్న తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి వెంటనే వారి ఇంటికి వెళ్లి దగ్ధమైన ఇంటిని పరిశీలించి తక్షణ సహాయం కింద 5000 రూపాయలు తో పాటు కింటల్ బియ్యాన్ని అందజేశారు అనంతరం నిరుపేద కుటుంబానికి చెందిన బోగే సుమలత ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో వారికి ఎంపిటిసి మండల రమేష్ తన సొంత ఖర్చుతో 25 కిలోల బియ్యం,నిత్యవసర సరుకులు,దుప్పట్లు అందజేశారు బోగే సుమలత భర్త రాజు మరణించగా వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు మానవతా వాదులు స్పందించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించాలని ఎంపీటీసీ మండల రమేష్ కోరారు.

# ఫైర్ ఇంజన్లతో రాజన్న ఆలయ శుద్ధి



**వేములవాడ, ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి):** వచ్చే నెల 8న జరుగనున్న మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని రాజన్న ఆలయాన్ని శనివారం అందంగా ముస్తాబు చేయడానికి ఫైర్ ఇంజన్లతో శుద్ధి చేశారు. రాజన్న ఆలయ రాజగోపురంతో పాటు, దేవాలయం విమాన గోపురాలను నీటితో శుభ్రం చేశారు. ఆలయ గోపురాలకు రంగులు వేయడానికి ముందు ప్రతి సంవత్సరం ఫైర్ స్టేషన్ సిబ్బంది రాజగోపురం, విమాన గోపురాలు, కోటిలింగాలతో పాటు ఆలయాన్ని నీటితో శుద్ధి చేస్తారు.

